

16వ పేజీలో...

## ముగ్గురు మంత్రులు ఉన్నా ఖమ్మం జిల్లాలో అభివృద్ధి శూన్యం

పంచాయతీ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్‌ను ఓడించండి

విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 20, డిసెంబర్ 2024 16 పేజీలు


# అడ్డగోలు.. రిజిస్ట్రేషన్లు

## అంతులేని అక్రమాలు




దమ్మపేట-అశ్వారావుపేట మండలాల్లో ఈ మధ్యన ఇళ్ళ డోర్ నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు విచ్చలవిడిగా నమోదయినట్లు ఆరోపణలు తీవ్రతరమౌతున్న విషయం తెలియంది కాదు. ఇదే అంశంమీద ఆశాఖ అంతర్గత సంక్షోభంతో అడ్డుడుకుతున్నదన్న వార్తల్నీ మనం వింటూనే ఉన్నాం. వినియోగదారులు ఎవరి అవసరాలకోసం వాళ్ళు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నప్పుడు యంత్రాంగాన్ని నిందించడం అంత సబబు కానప్పటికీ సమాజహితపు కోణంలో విశ్లేషించినప్పుడు ఈ అక్రమం వల్ల పేదలు బలైపోతున్నారనేదాన్ని సంబంధిత ప్రభుత్వాంగాలు గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** ఈ మాట ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే కేవలం డోర్‌నెంబర్లమీద ఇళ్ళను రిజిస్ట్రేషన్ చేసేస్తే.,తద్వారా ఎవరైతే ఆస్తిని కొనుగోలు చేస్తున్నారో వాళ్ళకి "టైటిల్" దక్కదు కేవలం రిజిస్టర్డ్ దస్తావేజు మాత్రమే. ఈ లావాదేవీకి చట్టబద్ధత ఉండదు. పైగా ఇదేదో "లింకుడాక్యుమెంట్‌గా" భ్రమిస్తూ, ప్రైవేటు ఫైనాన్సర్ల వ్యాపారానికి పేదలు బలైపోతున్నారు. దళారీలు పుట్టుకొచ్చి ఇలా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తీసి, వీటి ఆధారంగా ఆ ప్రైవేటు బ్యాంకుల్లో రుణాలిప్పిస్తున్నారు. కమీషన్లన్నీ పోను యజమాని చేతుల్లో ఏమీ ఉండటంలేదు. చివరికి అన్యాయంగా రుణగ్రస్థులైపోతున్నారు. జాతీయ బ్యాంకులేవీ టైటిల్ సక్రమంగా లేకపోతే ఎట్టిపరిస్థితుల్లోనూ అప్పులివ్వవు కదా. అందుకనే దొడ్డిదారిన అమాయకులను ఇలా నిండా ముంచేస్తున్నారు. ఈలాంటి మోసాలకు

దమ్మపేట-అశ్వారావుపేటల్లో విచ్చలవిడి తనం

డోర్‌నెంబర్ల ఆధారంగా ఇళ్ళ సేల్‌డీడ్స్

ఇది తగదని అధికారులు చెప్పినా బేఖాతర్

చట్టానికి విరుద్ధంగా సబ్‌రిజిస్ట్రార్ వ్యాఖ్యలు

2 లో..

# కదిలిన యంత్రాంగం

**సత్తుపల్లి, ప్రభాతవార్త :** ఆంధ్ర, తెలంగాణ,రాష్ట్రాల మధ్య రెండు గ్రామాల మధ్య ఉన్న వెనుకకుంట చెరువు వివాదం పై రెవెన్యూ నీటిపారుదల శాఖ ఎట్టకేలకు స్పందించారు. ఈ చెరువు ఆంధ్ర రాష్ట్రంలోని చింతంపల్లి గ్రామానికి చెందిన వారు చెరువుని ఆక్రమించుకొని వివిధ పంటలు వేసి సాగు చేస్తున్నారని, తెలంగాణకు చెందిన సత్తుపల్లిమండలం పాకల గూడెం పంచాయతీలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన వారు మధ్య గత కొంతకాలంగా వివాదం నడుస్తుంది. పై రెండు గ్రామాల మధ్య ఈ చెరువు చిచ్చు గురించి వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించడంతో ఎట్టకేలకు స్పందించి అధికార యంత్రాంగం కదిలింది.

**వార్త ఎఫెక్ట్**

పాకల గూడెం పంచాయతీలోని ఉన్న ఒకే ఒక్క ఈ వెనుక కుంట చెరువు సర్వే నంబర్ 133 లో దాదాపు 36 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇట్టి చెరువు గతంలో ఇక్కడ పని చేసి వెళ్లిన ఓ తాసిల్దారు కాసులకి కక్కుర్తి పడి ఆంధ్ర ప్రాంతం వారికి దొంగ పట్టాలు ఇచ్చారని అది ఇప్పుడు కేవలం 5 ఎకరాల్లో మాత్రమే చెరువు ఉందని సత్యనారాయణపురం

చెరువు హద్దులు నిర్ణయిస్తాం.. ఆర్డీవో "వార్త కథనాలకు" స్పందన



2వ పేజీలో...



ఆగిఉన్న లారీని మరో లారీ ఢీ

క్యాబిన్‌లోనే చనిపోయి ఇరుక్కుపోయిన డ్రైవర్

# ఖాకీల నిర్లక్ష్యం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంతో లోడుతో వెళ్తున్న రెండు లారీల ఢీకోని డ్రైవర్ చనిపోయి క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. ఈ సంఘటన బుధవారం రాత్రి 8.10నిమిషాలకు చోటు చేసుకుంది. జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని కొత్తబస్టాండ్ సమీపంలో బుధవారం బూడిద లోడుతో వెళ్తున్న ఓ లారీ ఢీవైడర్‌ను ఢీకొని

2వ పేజీలో...

## మండల పాలనపై తహసీల్దార్‌లు పట్టు సాధించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మండలంలోని పి.హెచ్.సి, గురుకులాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేయాలి




ఖమ్మం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

2వ పేజీలో...

# అడ్డగోలు రిజిస్ట్రేషన్లు.. అంతులేని అక్రమాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

సబ్‌రిజిస్ట్రార్‌లు కారకులౌతున్నారు. అందుకనే ఈ శాఖకు గతంలో స్పష్టమైన ఆదేశాలున్నాయి. సర్వేనెంబర్లు..పక్కా టైటిల్ లేకుండా ఇళ్ళను కేవలం డోర్‌నెంబర్లమీద రిజిస్ట్రేషన్లు చేయకూడదని. కానీ అవేవీ పట్టించు కోకుండా కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం బరితెగించిందనే నిందను మోస్తున్నది. ఈ సందర్భంగా పెద్దఎత్తున డబ్బు చేతులు మారిందనే ఆరోపణలూ సహజమే అయినా., ఇచ్చినవారు చెప్పరు తీసుకున్నవారు అంతకన్నా నోరు మెదపరు కాబట్టి దీన్నిక్కడ ప్రస్తావించడం తప్పవుతుంది. సరే అది వేరే విషయం. గ్రామ కంఠమని సర్టిపికెట్ ఉండదు. సర్వే నెంబర్ ఏమిటో అసలు డాక్యుమెంట్‌లో ప్రస్తావనే ఉండదు. మరి దీన్ని సబ్‌రిజిస్ట్రార్ ఎలా అనుమతిస్తారో ఉన్నతాధికారులు తేల్చాల్సిన అంశం.

### సబ్‌రిజిస్ట్రార్ వ్యాఖ్యలు :

ఈరెండు మండలాల్లో విచ్చలవిడిగా డోర్‌నెంబర్ల ప్రాతిపదికన ఇళ్ళ రిజిస్ట్రేషన్ జరిగిందనే దానిపై మళ్ళీ ఈ మధ్యనే జాయినైన కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాస్‌ని ప్రభాతవార్త వివరాలు కోరగా ఆయన రెండు మాడూ వ్యాఖ్యలు చేశారు. ఐతే అవేవీ చట్టపరిధిలో ఆమోదయోగ్యం కానివి. ఆయన అన్నమాటల్ని పరిశీలిద్దాం. 1) ఆయా రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఆస్థులయొక్క సమగ్ర వివరాలు (ఎసెస్‌మెంట్స్) మాకు అందుబాటులో ఉండవు కదా. అంటే అది ప్రభుత్వ భూమా లేక గ్రామ కంఠమా అనే ఆధారాలు తెలియనప్పుడు మేమేం చేయగలం ? 2) ఇలాంటివేమైనా మీ దృష్టికి (ప్రభాతవార్త దృష్టికి) వస్తే కనుక నాకు చెబితే "క్యాన్సిల్ చేసి పారేస్తా". 3) అయినా ఈమధ్య గోలగోలైంది ఇప్పుడు అసలు చేయట్లేదు. ఇదీ సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు. ఈ మూడు అంశాలనూ విడివిడిగా విశ్లేషిద్దాం.

### ఎసెస్‌మెంట్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయవచ్చా

ఓ డాక్యుమెంట్‌ని రిజిస్టర్ చేస్తున్నప్పుడు అందులోని వాస్తవాలను గమనించకుండా తనవద్ద ఎలాంటి ఆధారాలు లేదా సమాచారం లేదని చెబుతున్న సబ్‌రిజిస్ట్రారే ఆ రిజిస్టర్ ప్రక్రియని ఎలా ఆమోదిస్తారు. ఈ వాదన చాలా వింతగా ఉన్నది. సబ్‌రిజిస్ట్రార్ అనుసరించాల్సిన నియమాల్లో రిజిస్ట్రేషన్ ఏక్ట్-1908 ఒక ప్రధాన విషయాన్ని నొక్కి చెప్పింది. ఏదైతే రిజిస్ట్రర్ కాబడుతున్నదో ఆ డాక్యుమెంట్‌కి న్యాయపరమైన సామర్థ్యం(లీగల్ కెపాసిటి) ఉందోలేదో పరిశీలించుకోవాలని స్పష్టంగా ఉంది. మరి సర్వే నెంబర్లు లేకుండా లేదా లోకల్ అధారిటీస్ ధృవీకరణలు లేకుండా కేవలం డోర్‌నెంబర్లను ప్రాతిపదికగా చేసుకుని రిజిస్ట్రేషన్లు ఎలా చేస్తారో శ్రీనివాస్ చెప్పాలి. ఇక్కడ జరిగిన ప్రక్రియకు న్యాయపరమైన సామర్థ్యం లేదనే విషయాన్ని తెలుసుపోలేక పోయారా ? అనే ప్రశ్న ఎదురైతే ఆయన ఖచ్చితంగా సమాధానం చెప్పుకోవాల్సిందే కదా. పైగా సంతృప్తికరమైన ఆధారాలు సమర్పించకుంటే డాక్యుమెంట్ ప్రతిపాదనను తిరస్కరించే అధికారం కూడా ఆయనకు ఉన్నప్పుడు తనకు ఎసెస్‌మెంట్ అందుబాటులో లేదని చెప్పడం ఎంతవరకూ హేతుబద్ధతో ఆలోచించాలి.

### సమాచారమిస్తే "డాక్యుమెంట్లు" రద్దుచేస్తా

ఆయనకు తెలిసి ఆమాటన్నారో లేక మరేదైనానోగానీ.,ఒకసారి సబ్‌రిజిస్ట్రార్ ఒక డాక్యుమెంట్‌ని రిజిస్టర్ చేసిన మరుక్షణం రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 17 కింద (డాక్యుంట్‌కి నెంబర్ జనరేట్ఐన తక్షణం) రిజిస్ట్రార్‌వారి పాత్ర డిస్చార్జ్ అవడమే కాకుండా., ఈ ప్రొవిజన్‌కింద ఆ డాక్యుమెంట్‌ని "రీకాల్" చేసే అధికారమూ ఆయనకు ఉండదు. ఒకవేళ కొనుగోలుదారుడు-విక్రయదారు మధ్య ఏదేని వివాదమొచ్చి రిజిస్టర్డ్ డాక్యుమెంట్‌ని క్యాన్సిల్ చేయాల్సివస్తే " స్పెసిఫిక్‌రిలీఫ్‌ఏక్ట్-1963 (ఎస్ఆర్ఎ) సెక్షన్-31 ద్వారా బాధితులు సివిల్ కోర్టుల్లో దావాలు వేసుకోవాలి తప్ప, ఒక సబ్‌రిజిస్ట్రార్‌కి తను చేసిన రిజిస్ట్రేషన్‌ని రీకాల్‌చేసే అధికారం లేదు ". "ఫంక్టస్ అఫిషియో" అంటే ఇది రెస్‌జ్యుడికాటా నియమాన్ని సూచిస్తుంది. ఇలాంటి సందర్భంలో సెక్షన్83కింద రిజి స్ట్రేషన్ పొందినవారు తప్పుడు డాక్యుమెంట్లు సమర్పించినా, లేదా అసంబద్ధ వాంగ్మూలాలు దాఖలు చేసినా ప్రాసిక్యూట్ చేయించగలరు తప్ప, క్యాన్సిలేషన్ సబ్‌రిజిస్ట్రార్ పరిధి కానేకాదు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు వారు "సత్యపాల్ ఆనంద్ వర్సెస్ స్టేటాఫ్ మధ్యప్రదేశ్ (2016) 10-ఎస్‌సిసి 767 కేసులో స్పష్టం చేశారు కూడా. సెక్షన్ 68 కింద ఇలాంటి హక్కు సబ్‌రిజిస్ట్రార్‌కి లేదని తేల్చి చెప్పారు. ఐతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం "రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 77-ఎ ద్వారా ఇలాంటి కొన్ని పరిమిత అధికారాలు సబ్‌రిజిస్ట్రార్లకు, ఐజి లకు దఖలు పరుస్తూ" చట్టసవరణకు 2023-ఎమెండ్‌మెంట్ బిల్లు పేరుతో అసెంబ్లీ తీర్మానం చేయించి, 17.12.2023 తేదీన భాతర రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. ఆ బిల్లు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నదో తెలియదు. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రం కూడా సవరణకు ఉపక్రమించింది. ఐతే మన తెలంగాణాలో మాత్రం ఇలాంటివేవీ లేవనే తెలుస్తున్నందున రిజిస్ట్రేషన్ ఏక్ట్ ప్రకారం సబ్‌రిజిస్ట్రార్‌కు డాక్యుమెంట్ క్యాన్సిలేషన్ అధికారం లేదు కేవలం ఇది సివిల్‌కోర్టులు మాత్రమే పరిశీలించాలి. ఐనా ఇదంతా అనవసరం. మేం మీకు సమాచారమివ్వడమేంటి విచిత్రంగా. నిబంధనలకు నిప్పుపెట్టి ఎన్ని రిజిస్ట్రేషన్లు జరిపారో రికార్డంతా మీదగ్గర పెట్టుకుని మమ్మల్ని వివరాలు అడుగుతారేం?.

### ఇకపై అలాంటి రిజిస్ట్రేషన్లు ఉండవు

ఇకపై ఉండవంటే ఇప్పటిదాకా చేసినట్లేకదా ? డోర్‌నెంబర్లమీద రిజిస్ట్రేషన్లు చేయకూడదని శాఖాపరమైన ఆదేశాలుండగా, వాటిని ఎందుకు పక్కన పెట్టారు ? ఈసందర్భంలో ఓ మాట చెప్పాలి. ఇలాంటి వివాదాలు గతంలోనూ ఎన్నోసార్లు జరిగాయి.

కేవలం ఇంటిపన్ను రశీదులను ఆధారం చేసుకుని అడ్డగోలు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ప్రభాతవార్త అనేకమార్లు లోతైన అక్రమాలను బయటపెడితే., ఆనాటి సబ్‌రిజిస్ట్రార్లు కూడా ఇలానే అన్నారు.

ఇకపై ఇలాంటివి ఉండవని. ఎప్పటికప్పుడు స్టాంప్ ్స అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఇవి సర్వసాధారణమయ్యాయి.

ఉన్నతాధికారులు ఆలోచించుకోవాలి. మీకు స్టాంప్‌డ్యూటీనే ముఖ్యమనుకుంటే చేసేదేం లేదు. ఇలాంటి వాటివల్ల ప్రైవేటు బ్యాంకుల వారు నిరుపేదల ఉసురుపోసుకుంటున్నారు. ఆకోణంలో కూడా ఆలోచించాల్సి ఉన్నది.

# కదిలిన యంత్రాంగం

**(మొదటి పేజీ తరువాయి..)**



గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వార్త పేపర్ లో వచ్చిన కథనాలకు స్పందించిన సత్తుపల్లి తాసిల్దార్ యోగేశ్వరరావు నీటి పారుదల శాఖ డిఈ మరియన్నలు వారి సిబ్బందితో చెరువును గురువారం పరిశీలించడం జరిగింది.

### సాగు రైతులకు నోటీసులు ఇస్తాం ఐ బి డి ఈ :

మండల పరిధిలోని పాకలగూడెం పంచాయతీలోని వెనుక కుంట చెరువులో సాగు చేస్తున్నటువంటి ఆంధ్రాలోని చింతంపల్లి గ్రామానికి చెందిన రైతులకు నోటీసులు ఇస్తామని, వారి దగ్గర ఏమేమి ఆధారాలు ఉన్నాయి, ఉంటే వారికిభూ పట్టాలు ఎలా సంక్రమించాయని, వారికి ఎప్పుడు ఈ పట్టాలు ఇచ్చారు నోటీసులు అందిన రెండు రోజుల్లో లోపుతీసుకొచ్చి చూపించాలని ఐ బి డి ఈ మరియన్న గురువారం ప్రభాతవార్తకు చెప్పారు.

### చెరువుని సర్వే చేస్తాం : ఆర్డిఓ

ఆంధ్ర,తెలంగాణ, రాష్ట్రాల్లోని రెండు గ్రామాల మధ్య నెలకొన్న వెనుకకుంట చెరువు వివాదంను పరిశీలించానని నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖలో సంయుక్త ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహించి చెరువు హద్దుల్ని ఏర్పాటు చేస్తామని కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్ రాజేందర్ గౌడ్ గురువారం ప్రభాతవార్తకు చెప్పారు.

# 'ట్రాఫిక్" ఖాకీల నిర్లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

నిల్చిపోయింది.ఆ లారీని ట్రాఫిక్ పోలీసులు 24గంటలు పూర్తవుతున్న అక్కడ నుంచి తొలగించలేదు. దీంతో ఆగి ఉన్న లారీ వెనుక నుంచి వైరా వైపు నుంచి వస్తున్న ఐరన్ స్థంబాల లోడుతో ఉన్న లారీ ఢీకొంది. దీంతో ఐరన్‌లోడుతో ఉన్న లారీ డ్రైవర్ చనిపోయి క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. ఖమ్మం కొత్తబస్టాండ్ సెంటర్ ప్రయాణీకులతో పాటు నిత్యం రద్దీగా ఉండటంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ట్రాఫిక్ పోలీసులు డివైడర్‌ను ఢీకోన్న లారీని వెంటనే తొలగించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని అక్కడ గుమికూడిన ప్రయాణికులు పేర్కొన్నారు. క్యాబిన్‌లో చనిపోయి ఇరక్కపోయి ఉన్న డ్రైవర్‌ను బయటకు తీసే ప్రయత్నం స్థానికులు చేసినప్పటికి ఫలించలేదు. సంఘటన అంతా జరిగాక పోలీసులు వచ్చి విజిల్స్ వేసుకుంటూ హడాహుడి సృష్టించడంపై స్థానికులు విమర్శలను సంధించారు. ఒకరోజు ముందు రాత్రి జరిగిన సంఘటనలో ప్రమాదానికి గురైన లారీని తొలగించి ఉంటే ఈ దుర్ఘటన జరిగేది కాదని పేర్కొన్నారు.

# మండల పాలనపై తహసిల్దార్‌లు పట్టు సాధించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మండలంలోని పి.హెచ్.సి, గురుకులాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేయాలి**

**ప్రభుత్వ భూములలో ప్రైమ్ ల్యాండ్స్‌కు వెంటనే ఫెన్సింగ్ వేయాలి**

**సంక్రాంతి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి**

**రెవెన్యూ శాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ పనితీరుపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు, ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, మీసేవా దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఓటర్ల జాబితా తయారీ, తదితర అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..సంక్రాంతి లోపల ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో 4,400 ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉంటే వీటిలో దాదాపు 2400 దరఖాస్తులు ఫిజికల్ ఫైల్ అందని కారణంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని పూర్తి చేసేందుకు సంబంధిత ఫైల్స్ వెంటనే రెవిన్యూ డివిజన్ అధికారి,అదనపు కలెక్టర్, కలెక్టర్ కార్యాలయాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు.మండలాల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు ఎటువంటి వ్యూహం పాటించాలో ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి తహసిల్దార్ తన దగ్గర ఉన్న పెండింగ్ దరఖాస్తులు ఎలా పరిష్కరించాలో ప్రణాళికను రెవెన్యూ డివిజన్ అధికారికి సమర్పించాలని, సంక్రాంతి వరకు ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పరిష్కారం అవ్వాలని అన్నారు. 5 ఎకరాల కంటే తక్కువ ఉన్న ఆర్.ఎస్ఆర్ దరఖాస్తులను డిసెంబర్ నెలలో, 10ఎకరాల వరకు ఉన్న ఆర్.ఎస్ఆర్ దరఖాస్తులు సంక్రాంతి వరకు పరిష్కరించాలని, 10 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న దరఖాస్తులను సంక్రాంతి తర్వాత ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పరిష్కరిద్దామని కలెక్టర్ తెలిపారు. మండలంలో ప్రజావాణి కార్యక్రమానికి స్పందన రావడం లేదని, మండల స్థాయి సమస్యలకు జిల్లా వరకు దరఖాస్తుదారులు రాకుండా చూసుకోవాల్సిన బా ధ్ ్య త తహసిల్దార్ ల ె ఎ ు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మండల ప్రజావాణికి వచ్చే దరఖాస్తుల డిస్పోజల్ లో క్వాలిటీ పెంచాలని, మండల ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం పెంచాలని అన్నారు.మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని అన్నారు. మండల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ తనిఖీ చేస్తూ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేయాలని అన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శనలో బియ్యం నాణ్యత, ఆహార సామాగ్రి భద్రపరిచే స్టోర్ రూమ్ ను తప్పనిసరిగా పరిశీలించాలని, దుప్పట్లు ఉన్నాయా, దోమల నుంచి రక్షణకు తీసుకుంటున్న చర్యలు చేపట్టాలని, చిన్న, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అన్నారు.స్లాట్ బుకింగ్ సమయంలో రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలను అనవసరంగా అధిక సమయం వేచి ఉండేలా చూడవద్దని,ఏదైనా రిజిస్ట్రేషన్ ఆపాల్సి వస్తే రాత పూర్వకంగా కారణాలను తెలియజేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకునే వారి ఐడెంటిటీ గుర్తించిన తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆక్రమణకు గురైన ప్రైమ్ ల్యాండ్స్ ను ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా వెంటనే ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవాలని అన్నారు. మండలాల వారీగా ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు, ఎంత భూమి ఆక్రమణకు గురైంది, ఎవరు ఆక్రమించారు, దానికి గల కారణాలు, ప్రస్తుత స్థితిగతులు మొదలగు అంశాలపై నివేదిక అందించాలని అన్నారు. ప్రభుత్వం ఎంత భూమి పంపిణీ చేసింది, సంబంధిత లబ్దిదారుల దగ్గర ఇప్పుడు ఎంత ఉంది వంటి వివరాలను సేకరించాలని అన్నారు. ప్రభుత్వ భూ ఆక్రమణదారులలో తక్కువ భూమి ఆక్రమించిన పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎవరైనా ఉంటే వారి ఆర్థిక స్థితిగతులను నివేదికలో పొందుపర్చాలని అన్నారు. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న ప్రైమ్ ల్యాండ్స్ కు వెంటనే ఫెన్సింగ్ వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల దగ్గర నుంచి ప్రధాన కార్యాలయం నుండి మనకు వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలు గురించి వివరాలను తెలియ జేయాలని, తీసుకున్న చర్యలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒకే రకమైన దరఖాస్తుతో ప్రజలు పలు మార్లు కార్యాలయానికి వచ్చే అవకాశం ఉండవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెలరేగుతున్న ' మిడ్‌నైట్ మట్టి మాఫియా '

## మందలపల్లి అడ్డా గా గుట్టలు గుల్ల

*దమ్మపేట రూరల్, , ప్రభాతవార్త :*

మిడ్ నైట్ మాఫియా ను అదుపు చేయడం అధికారులకు చేతగాని క్రియగా మారింది. మైనింగ్ అధికారులు స్థానికంగా లేకపోవడంతో మిడ్‌నైట్ మట్టి దళారులు పుష్ప రేంజ్ లో మాఫియా గ్యాంగ్ ను మరిపిస్తున్నారు. పుష్ప 2 చిత్రంలో ఎలాగైతే ఎర్రచందనం స్మగ్లిగ్ చేస్తూ అధికారులను సవాల్ చేస్తాడో అదే మాదిరిగా ఎర్రమట్టిని స్మగ్లింగ్ చేస్తూ పుష్ప3 సినిమా చూపిస్తున్నారు మిడ్ నైట్ మాఫియా. గతంలో కొన్ని వార్తా కథనాల ద్వారా మట్టి తరలుతుంది.. అధికారులు ఎక్కడా అంటూ శీర్షికలు ప్రచురించినప్పుడు కొన్నిరోజుల వరకు నిశ్శబ్దంగా పావులు కదిపారు. అధికారులు కూడా అప్రమత్తంగా లేకపోవడంతో మిడ్‌నైట్ మాఫియా మళ్ళీ తన పంజా విసురుతుంది. రాత్రికి రాత్రే గుట్టలను మాయం చేస్తూ అతి విలువైప ప్రభుత్వ భూములను చదును చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఎందుకు ఇలా జరుగుతుంది..? అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు..? ప్రతి అక్రమం వెనుక అధికారులు ఉండి పహారా కాయాలంటే సాధ్యపడని అంశంగా భావిస్తూ మాఫియా ఈ విధమైన పోకడకు తెరలేపుతుందా...? అనే అంశాలు ప్రతి ఒక్కరిని ప్రశ్నిస్తున్నాయి. ఇలా ఉంటే ప్రభుత్వ ఆస్తులను కాపాడేవారెవరు...? రెవిన్యూ అధికారులా...? పోలీస్ యంత్రాంగమా..? మైనింగ్ శాఖ అధికారులా...? లేక అటవీ పరిసరాలలో ఉంది కాబట్టి అటవీ శాఖాధికారులా...? ఇలా సామాన్య



ప్రజలనుండి ప్రశ్నల భాణాలు సందిస్తున్నారు.

ఇదే ఆసరాగా చేసుకున్న మిడ్‌నైట్ మాఫియా భద్రాద్రి జిల్లాలోని దమ్మపేట మండలాన్ని , అందునా మందలపల్లి గ్రామంలో ఉన్న మట్టి గుట్టలను కొల్లకొట్టేందుకు మళ్ళీ తెరలేపారు. అందరూ నిద్రపోతున్న సమయంలో ఒకొక్కటిగా మందలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రక్కనుండి ఉన్న రహదారిలో ట్రాక్టర్లను నేరుగా గుట్టల దగ్గరకు తీసుకువెళ్ళి మట్టిని తరలిస్తున్నారు. రాత్రి సమయాలలో అధికారులు ఎవరూ ఉండరు గనుక మాఫియాకు పని సులభతరంగా మారుతుంది. తరలిస్తున్న మట్టిని మధ్యలో ఉన్న దళారులు ఒక ట్రక్కు మట్టికి దాదాపుగా 1000 రూపాయలనుండి 1500 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ వసూళ్ళ రాజాలు ఎవరు..? ఎవరెవరికి ఈ వసూళ్ళలో వాటాలు చేరుతున్నాయనే అంశాలను అధికారులు నిగ్గుతేల్చాల్సి న అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఒక వేళ అధికారుల కనుసన్నలలో ఈ మైనింగ్ మాఫియా తన కార్యక్రమాలను గుట్టుచప్పుడు కాకుండా గుట్టలను మింగుతున్నాయా..? అనే సందేహాలు కూడా ప్రజలలో రేకిత్తిస్తున్నాయి. ఇలా తరలించిన మట్టిని నర్సరీలకు ఎంతకు విక్రయిస్తున్నారు...?



ఎర్రమట్టి తప్పనిసరిగ్గా అవసరం ఉన్నది కేవలం నర్సరీ మొక్కల పెంపకానికి మాత్రమే... అసలే ఏజెన్సీ ప్రాంతంలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేట్ నర్సరీలు తమ కార్యకలాపాలను దళారుల చేత దర్జాగా నడిపిస్తున్నారు. వీరికి అధికారుల భయం లేక పోగా రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండటంతో ప్రభుత్వ భూములు లేకాదు రైతుల పట్టా భూములు కూడా చాలడం లేదు. వీరికి కావాలసిన ఎర్రమట్టిని ప్రభుత్వ భూముల గుట్టలనుండా అర్ధరాత్రి సమయాలలో కొల్లగొడుతున్నారు. అసలు నర్సరీల వ్యవస్థ లేని రోజుల్లో ఎక్కడ గుట్టలు అక్కడే గప్‌చుప్‌గా ఉండేవి. నర్సరీ వ్యవస్థ రోడ్డుపైకి వచ్చిన నాటి నుండి దళారుల వ్యవస్థలను పోషిస్తున్నారు. వారు ఎంతకైనా తెగించి రాజకీయ పలుకుబడులతో గుట్టలను పిండి చేస్తూ మట్టిని దర్జాగా దోచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాఫియాను అధుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే ప్రభుత్వ భూములు అనే పదం డిక్షనరిలో మాత్రమే రాబోయే తరాలకు చూపాల్సి న అవసరం అంటుందేమోనని మేధావుల అభిప్రాయం.

## సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - ఎస్పీ రోహిత్ రాజు

*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణా చర్యలు చేపట్టాలిజిల్లాలోని పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు సమావేశమయ్యారు.ముందుగా గత నెలలో వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు.ప్రజలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు



సూచించారు.అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా,మట్కా, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల



నియంత్రణకు పాటుపడాలని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఐటీ సెల్ సీఐ నాగరాజు రెడ్డి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

### - జిఎంపిఎస్ జిల్లా కమిటి సభ్యుడు గాయం తిరుపతిరావు

*పెనుబల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా రూ. 2 లక్షల నగదు బదిలీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న ఇందిరా పార్క్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెలు, మేకలు పెంపకం దార్ల సంఘం గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిఎంపిఎస్ జిల్లా కమిటి సభ్యుడు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టల పేరుతో కార్యక్రమాన్ని విచ్చిన్నం చేయడానికి ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగిందని, అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ప్రభుత్వం యొక్క మెడలు వంచి రెండో విడత నగదు బదిలీ సాధించేవరకు పోరాడుతామని గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు.

# నేరాలు-దారుణాలు

## ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేత



*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బి.కోటేశ్వరరావు గారు ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించారు. ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తమ కార్యాలయంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ గారి కుటుంబానికి రూ.8,58,320 చెక్కును అందజేశారు. భద్రతా విభాగం నుంచి ఎక్స్‌ గ్రేషియా రూపంలో ఈ నగదును వారికి అందజేయడం జరిగిందని తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు గారి కుటుంబ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటూ ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ,ఆర్ఐలు లాల్ బాబు,కృష్ణారావు,జిల్లా కార్యాలయ ఏవో అజ్మీరా మంజ్యా నాయక్, సూపరిండెంట్ సత్యవతి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి యాష్ ట్యాంకర్ బోల్తా

### - క్యాబిన్లో చిక్కుకున్న డ్రైవర్

### - బయటకు తీసిన పోలీసు, ఫైర్ సిబ్బంది



*జూలూరుపాడు, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

మండలంలోని సీతారామ కార్యాలయం వద్ద తెల్లవారుజామున కారును తప్పించబోయి అదుపుతప్పి యాష్ టాంకర్ రహదారి ప్రక్కన ఉన్న పొలంలో బోల్తా పడింది ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్కు తీవ్ర గాయాలు అయ్యాయి మణుగూరు నుండి జాన్పాడు వెళుతున్న యాష్ టాంకర్ జూలూరుపాడు సమీపంలో బోల్తా పడటంతో డ్రైవర్ స్టీరింగ్ క్యాబిన్ మధ్యలో చిక్కుకున్నాడు సమాచారం తెలిసిన వెంటనే హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు డ్రైవర్ను కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టారు జెసిబి క్రేన్ సహాయంతో కొత్తగూడెం ఫైర్ రిస్కు సిబ్బందితో కలిసి రెండు గంటల పాటు శ్రమించి డ్రైవర్ను బయటకు తీసి డ్రైవర్ ప్రాణాలు కాపాడారు ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ నచికిత్స కోసం 108 వాహనం ద్వారా కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు ఈ ఘటనతో కొద్దిసేపు రవాణా సౌకర్యానికి అంతరాయం ఏర్పడింది

## ఎస్సై రవిని సన్మానించిన నాయకులు

*జూలూరుపాడు, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు ఎస్సై గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాధావత్ రవిని గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు రామిశెట్టి రాంబాబులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు




## అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వాఖ్యాలు అహంకార పూరితమైనవని, భేషరతుగా దేశ ప్రజలకు ఆయన క్షమాపణలు చెప్పాలని దుమ్ముగూడెం మండలంలోని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు, టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు దామెర్ల శ్రీనివాసరావు వేరు వేరు ప్రకటనలో డిమాడ్ చేశారు

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత
### -ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని చిన్ననల్లబెల్లి గ్రామశివారులో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న నాటుసారాను భద్రాచలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పట్టుకుని గురువారం ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాలతో భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహిమున్నీసాభేగం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు తన సిబ్బందితో కలిసి దుమ్ముగూడెం మండలం చిన్ననల్లబెల్లి గ్రామశివారు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. తాలిపేరు కాలువ సమీపంలో ఒక ఆటోను ఆపి తనిఖీలు చేయగా అందులో 20 లీటర్ల నాటుసారాను గుర్తించి స్వాధీన పరుచుకున్నారు. మండల పరిధిలోని పాత జిన్నెలగూడెం, వీరభద్రాపురం గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని భద్రాచలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ అలీం, సిబ్బంది కే.బాబు, బీ.వీరబాబు, ఆర్.రాకేష్, పి.లలిత, ఎం.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనేతర కన్నుసన్నల్లోనే అటవీ సహజ వనరులు

చర్ల, ప్రభాతవార్త : చర్ల మండల కేంద్రంలో ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ అడవి మీద భూమి మీద ఇతర సహజ వనరులపై ఆదివాసీలకు హక్కు ఉన్నప్పటికీ ఆ యొక్క వనరులు ఆదివాసులకు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆందోళన వ్యక్త పరిచారు. షెడ్యూల్ ప్రాంతాలలో గోదావరి పరివాహక ప్రాంతాలైన భద్రాచలం నుండి వాజేడు వరకు అటు బూర్గంపాడు నుండి ఏటూరునాగారం వరకు కొనసాగుతున్న ఇసుక ర్యాంపులు అందులో గిరిజన మహిళ సొసైటీలు పేరుకు మాత్రమేనని, పెత్తనం మొత్తం రేసింగ్ కాంట్రాక్టర్లదే కొనసాగుతుందని ఆరోపించారు. ఇసుక ర్యాంపుల పేరుతో మొత్తం గ్రామాలలో అమాయక ఆదివాసీల మధ్య గొడవలు పెట్టేగి పోతున్నాయని, ప్రశాంతంగా ఉన్న ఆదివాసి గ్రామాలు ఇసుక ర్యాంపుల వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఇసుక పెట్టుబడిదారులు గ్రామాలలో ఉన్న మహిళలు యువకులకు తలమో పలమో ఇచ్చి గ్రూపులుగా తయారు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గడిచిన 10 ఏండ్ల



కాలంలో ఇసుక ర్యాంపుల నుండి సొసైటీ సభ్యులు గానీ ఆయా పంచాయతీ పరిధిలో గల ఆదివాసి ప్రజలు ఏ మేరకు ఆర్థికంగా అభివృద్ధి చెందారో అధికారులు వెల్లడించాలని అన్నారు. ప్రతి సొసైటీ సభ్యుల బ్యాంక్ బ్యాలెన్స్ ఎన్ని లక్షల రూపాయల జమ చేసి ఆర్థికంగా ఇసుక ర్యాంపుల ద్వారా ఎదిగారని సూటిగా ప్రశ్నించారు.సమావేశంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తవరపు జానకిరామ్, బీరబోయిన శేఖర్, శరం రవీందర్, శరం సుధాకర్ పాల్గొన్నారు.

## శ్రీదత్తశేషసాయిబాబా వారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకములు, బాబా వారికి నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు శ్రీనివాసరావు ఇచ్చిన ఆర్థిక సహాయంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేక మంది భక్తులు బాబా వారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీ.టీ.వి.రమణరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను కొనసాగించాలి -సీపీయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను రద్దు చేయడం వల్ల ఆర్టీసీ ఆదాయానికి గండి పడుతుందని ఇటువంటి నిర్ణయాలు ఆర్టీసీ ఆర్.ఎం, భద్రాచలం డిఎం లు తీసుకోవడం సరైంది కాదని, రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధరించాలని, భద్రాచలం డిపోలో కార్మికులపై ఆర్టీసీ డిఎం వేధింపులు ఆపాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు గురువారం ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా వద్దకు ఆర్టీసీ డి.ఎం తిరుపతిరావు వచ్చి డిసెంబర్ నెల చివరినాటికి రద్దు చేసిన బస్సులను పునరుద్ధరిస్తామని, కార్మికుల సమస్యలపై జేఏసీ నాయకులతో చర్చిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబులు మాట్లాడుతూ ... దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనేక రాష్ట్రాల నుంచి భద్రాచలం వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రయాణం దూరం అవుతున్న పరిస్థితి ఏర్పడుతుందని, భద్రాచలం నుండి బి హెచ్ సి ఎల్, కెపిహెచ్బి, చెన్నై, శ్రీశైలం తదితర బస్సులు రద్దు చేయడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేటు ట్రావెల్స్ వైపు వెళ్లి అధిక భారాన్ని మోయవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. మణుగూరు, కొత్తగూడెం, సత్తుపల్లి తదితర డిపోల నుండి మియాపూర్ వరకు మూడు మస్తర్లతో బస్సులు నడుపుతున్నప్పుడు భద్రాచలం నుంచి నడపడానికి వస్తున్న ఇబ్బంది ఏమిటి అని వారు ప్రశ్నించారు. గత నెల రోజుల క్రితమే సిపిఎం



పట్టణ కమిటీ ఆర్టీసీ భద్రాచలం డిఎంకు వినతిపత్రం సమర్పించినా స్పందించకపోవడం దారుణమని అన్నారు. కార్మికుల చట్టాలు అమలు చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఉన్నతాధికారులు కలిసి పనిచేస్తేనే ఆర్టీసీ పురోగతి సాధ్యమవుతుందని, గతంలో భద్రాచలం ఆర్టీసీ డిపోకు అనేక అవార్డులు, రివార్డులు పొందిన చరిత్ర ఉన్నదని పేర్కొన్నారు.ఇచ్చిన హామీ అమలు చేయకుంటే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు యుసైల జ్యోతి, ఎన్ నాగరాజు, కుంజ శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, సంద్రా భూపేంద్ర, ఎస్ .డి.ఫిరోజ్, ఏ రత్నం, ఏ జేగౌతమి, వై. పూర్ణ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన సీసీఎఫ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారి సీసీఎఫ్ భీమానాయక్ గురువారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. దుమ్ముగూడెంలో ఉన్న రేంజ్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఇటీవల ఆర్ అండ్ బీ శాఖ రిజర్వ్ ఫారెస్టులోని బక్కచింతలపాడు గ్రామం వద్ద నిర్మిస్తున్న బీ.టీ.రహదారిని పరిశీలించారు. ఇటీవల రహదారి పనులు రిజర్వ్ ఫారెస్టులో ఉండడం వలన నిలిచిపోయాయి. అట్టి స్థలాన్ని ఆయన పరిశీలించి సిబ్బంది తగు సూచనలు, సలహాలు అందించారు. సీసీఎఫ్ చర్ల మండలం పర్యటనకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎఫ్ఆర్‌వో కమల, పలువురు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం బెల్ట్ షాపులు తొలగించాలి

సారపాక, ప్రభాతవార్త : పాల్వంచ మండల కేంద్రంలో సేవాలాల్ మహిళా సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మహిళా సేన రాష్ట్ర నాయకురాలు మాలోత్ ఘంసి బాయ్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమంగా మద్యం అధిక ధరలు అమ్ముతూ ప్రతి గిరిజన తండాలలో, గూడాలలో విపరీతంగా మద్యం బెల్టు షాపులు పుట్టగొడుగుల వెలిసాయని, ఏజెన్సీలో గిరిజనుల చట్టాలను విరుద్ధంగా మద్యం, ప్రైవేటు ఫైనాన్స్ తో గిరి జనాన్ని రక్తాన్ని పిండి సొమ్ము చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే ఎక్సైజ్ శాఖ అక్రమ మద్యం అధిక ధరలు మరియు బెల్టు షాపులపై చర్యలు తీసుకోకపోతే త్వరలోనే మహిళా సేన ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కార్యచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. సమావేశంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు జరపల పరమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి యోగి నాయక్, మహిళా సేన జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతీ బాయి, పాల్వంచ మండల అధ్యక్షురాలు నందిని బాయి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రకళబాయి, నిర్మల బాయి, బుజ్జి బాయి, రాంబాయి, శారద బాయి పాల్గొన్నారు

## సీపీఐ 100వ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

సారపాక, ప్రభాతవార్త : బూర్గంపాడు మండలంలోని సారపాక సిపిఐ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి పినపాక నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26వ తారీఖున 100 వ సంవత్సరమునకు అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ప్రతి గ్రామశాఖలో సిపిఐ అరుణ పతాకాన్ని ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28వ తేదీన మణుగూరులో జరిగే సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు ,పార్టీ అభిమానులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారాం రెడ్డిపాంబయ్య గూడెం మాజీ ఎంపీటీసీ సిపిఐ సీనియర్ నాయకులు కామిశెట్టి రామారావు, సిద్దారపు సుబ్బారెడ్డిఏఐటీయూసీ ఐటిసి పిఎస్ పి డి అధ్యక్షులు ఎండి సాజిద్, అ ఖిలభారత యువజన సమైక్య జిల్లా నాయకులు షేక్ జహూర్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : సీఎం కప్ 2024 లో భాగంగా 16వ తేదీన భద్రాచలం సిటీ స్టైల్ సెంటర్లో నిర్వహించిన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన భద్రాద్రి జిల్లా క్రీడాకారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరందరామిరెడ్డి గురువారం రామచంద్ర డిగ్రీ కళాశాలలోని మైదానంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి క్రీడాకారులకు పతకాలు ఇచ్చారు. "జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 27 నుంచి జనవరి రెండు వరకు హైదరాబాదులో నిర్వహించే సీఎం కప్ 2024 లో స్టేట్ పవర్ లిఫ్టింగ్‌లో ఆడటానికి ఎంపిక అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి,తిరుమల రావు, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళపాయి పంచాయతీలో ప్రమాదవశాత్తు దగ్ధమైన మొక్కలు పరిశీలించిన ఎంపిడిఓ రేవతి



ములకలపల్లి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త): మండల పరిధిలోని తాళ్ళపాయి పంచాయతీ పరిధిలోని రిగిరెడ్డిపల్లి గ్రామంలో గల డంపింగ్‌షెడ్ దగ్గర రోడ్డుకు ఇరువైపులా వేసిన మొక్కలు ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో దాదాపు 25 మొక్కలు కాలిపోగా సమాచారం తెలుసుకున్న ఎంపిడిఓ రేవతి, ఎంపిఓ లక్ష్మయ్యలు వాటిని పరిశీలించారు. దగ్ధమైన మొక్కల విలువ సుమారు రూ.30వేలు ఉంటుందని కాగా ఈ మొక్కలు నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి జిల్లా కలెక్టర్ ఎంవి రెడ్డి ఉన్న సమయంలో కడియం నుండి తెప్పించిన మొక్కలుగా తెలిపారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశీలించిన వారిలో ఎపిఓ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి మాధురి తదితరులు ఉన్నారు.

# అమిత్ షా క్షేమాపణ చెప్పి,మంత్రి పదవి నుంచి వైతొలగాలి



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ సంఘ వనభోజనాల ఐక్య వేదిక కన్వీనర్ చెదవాడ.సూరి అధ్యక్షతన జరిగిన యస్.సి.,యస్.టి.బి.సి.మైనార్టీల ఐక్య కార్యాచరణ నల్ల రిబ్బన్లు కట్టుకొని తెలిపిన నిరసన తెలిపిన కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు,బహుజన సంఘాల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వేల్పుల.నరసింహారావు పాలుగోని,డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి దండ వేసి, మాట్లాడుతూ ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హోమ్ మంత్రివర్యులు అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని,డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం సాక్షిగా క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేసినారు.లేని ఏడలా విడతల వారిగా ధర్నా,నిరసన కార్యక్రమాలు,చలో ఢిల్లీ కార్యక్రమం చేబడతామని తెలిపినారు.ఈ నిరసన కార్యక్రమంలో లాయర్ కే.నాగేశ్వరావు,లాయర్ రమేష్,బి సి.సంఘం జనరల్ సెక్రటరీ కురుమల్ల.శంకర్,భూపతి.శ్రీనివాస్,మాల మహానాడు నాయకులు బడుగు.వీరాస్వామీ,నాగరాజు,సత్యనారాయణ,గుర్రం.రమేష్ తదితరులు పాలుగోన్నారు.

# వారసత్వ జన్యుపరమైన రుగ్మతలపై శిక్షణ



కొత్తగూడెం, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): స్థానిక ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో వారసత్వ జన్యుపరమైన రుగ్మతల సంస్థ, హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో మాతృ సంబంధమైన, పిల్లలో వచ్చే సాధారణ వారసత్వ జన్యుపరమైన రుగ్మతల గురించి వైద్యాధికారులకు, స్టాఫ్ నర్సులకు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు నెలలలోపు పిల్లలకు వచ్చే జండుపరమైన రుగ్మతలకు కారణాలు కనుగొనేందుకు లేబరేటరీ పరీక్షలు నిర్వహించాలని, పిఇల్లల్లో వచ్చే రక్తహీనత జీసీపీడీ లోపం వల్ల కలుగుతుందని అన్నారు. మెటబాలిక్ బయోటెక్నాలజీ ఆధారంగా వాటిని గుర్తించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాదా మోహన్, విజయలక్ష్మీ, డాక్టర్ బాలాజీ, ఆక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయి వైద్యం పేదలకు చేరువ చేయాలి



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు పేదలకు చేరువ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని గణేష్ టెంపుల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య ప్రైవేట్ ఆస్పత్రిని గురువారం అయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని సౌకర్యాలు ఉన్న ఆస్పత్రులు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర పరిస్థితిలో రోగులు హైదరాబాద్, ఖమ్మం వంటి నగరాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితులను అధిగమించేందుకు ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు తమ సేవలను మెరుగుపర్చుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ధనార్జనకు కాకుండా సేవా దృక్పధంతో వైద్య శాలలు కొనసాగించాలని సూచించారు. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా వున్నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదిత్య ఆస్పత్రిని నెలకొల్పి పేదలకు వైద్యసేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్ రావి మమత, కౌన్సిలర్లు, నాయకులు, వైద్యులు ప్రవీణ్, కృష్ణ ప్రసాద్, నాగరాజు, కోనేరు చిన్ని, విజయ్, సత్యనారాయణ చారి, పిడుగు శ్రీను, రవీందర్, మసూద్, రజాక్, కాసుల వెంకట్, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మూల్‌చంద్‌కు నివాళులర్పించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

రుద్రంపూర్, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త):



గురువారం రోజున మణుగూరు పి.కే ఓ.సి.పి 2 లో మొదటి షిఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న మూల్ చంద్(60) డంపర్ ఆపరేటర్,100 డంపర్ బోల్తా పడడంతో ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది, వారు ఈ మధ్యనే జీ.కే.ఓ.సి.పి నుండి డిప్యూటేషన్ మీద పీ.కే. ఓ.సి.పి2 మణుగూరు కు వెళ్లడం జరిగింది, వారికి భార్య నలుగురు పిల్లలు ఇద్దరు మ్మాయిలు ఇద్దరు అబ్బాయిలు,వారి పార్థివదేహాన్ని మణుగూరు నుండి చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్‌లో అతని నివాసం కు తీసుకురావడం జరిగింది. గౌతమ్ పూర్‌లో ఉన్న మూల్‌చంద్ మృతదేహాన్ని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జీ.కే. ఓ.సి.పి. అధికారులు రమేష్ పి.ఓ, మురళి మేనేజర్, రాందాస్ ఎస్.ఓ, ఖలీల్. అవినాష్, సంఘమిత్ర సంక్షేమ అధికారి, ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కె గౌస్, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, విప్లవ రెడ్డి రమాకాంత్, టి.రమేష్, జి. పరశురాం, బత్తుల శ్రీనివాస్, రామ్ సింగ్, కె.వి రావు, రాజు, దుర్గా సింగ్, రాంబాబు, కాసర్ల సమ్మయ్య, నాయి మహేష్, అక్బర్, గుతుల నవీన్,కరీంలు సందర్శించి నివాళులర్పించారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జన ప్రసాద్ జరిగిన సంఘటనపై డైరెక్టర్లతో మాట్లాడడం జరిగింది. మూల్చంద్ ఆత్మకు శాంతి కలగాలనివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా తరపునతెలియపరిచారు,,

# పట్టిన విష సర్పాలను వదిలిన సంతోష్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ఇళ్లలోకి చేరిన విష సర్పాలను పట్టుకొని అటు సర్పాలకు జనాలకు హాని కలవకుండా పట్టిన పలు రకాల విషయసర్పాలను పట్టుకొని అడవిలో వదిలిన ప్రాణదార స్నేక్ స్పెషలిస్ట్, సంతోష్ ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ... పాములు వన్యప్రాణులని అవి జీవ వైవిధ్యంలో భాగమేనని వాటి వల్ల ఎలుకలు కప్పలు కీటకాలు నియంత్రణలో ఉంటాయని తెలిపారు అందుకే వాటిని చంపవలసిన అవసరం లేదని ఇళ్లల్లోకి రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని, ఉద్దేశపూర్వకంగా పాములు హాని చేయవని తెలిపారు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సీఎం కప్ బ్యాట్మెంటన్ పోటీలకు ఆతిథ్యమిచ్చిన కేటీపీఎస్ ప్రాంగణం


- జిల్లా స్థాయి బ్యాట్మెంటన్ పోటీలకు 380 ప్రవేశాలు




పాల్వంచ టౌన్, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): పాల్వంచ కేటీపీఎస్ ఇండోర్ బ్యాట్మెంటన్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ బ్యాట్మెంటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్స్ ప్రభాకర్ రావు, పాలకుర్తి వెంకటేశ్వర్లు, శ్రీనివాసు మూర్తి బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బ్యాట్మెంటన్ పోటీలలో 300 పైగా క్రీడాకారులు ఎన్రోల్ చేసుకోవడం చాలా సంతోషకరమని, బ్యాట్మెంటన్ అసోసియేషన్ క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టడంపై చాలా సంతోషకరమని, గ్రామీణ స్థాయి పిల్లలను రాష్ట్రస్థాయి వరకు తీసుకువెళ్లే క్రమంలో మట్టిలో మాణిక్యాలు బయటపడతాయని తెలిపారు. పిల్లలు క్రీడల్లో పాల్గొనడం వలన ఫిట్నెస్ తో పాటు మనోధైర్యం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివై స్ ఓ పరంధామ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, సెక్రటరీ రాజేందర్, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, ఎస్ ఈ శేఖర్, బ్యాట్మెంటన్ అధ్యక్షులు ఇంటూరి రవి, సెక్రటరీ సావిత్రి మరియు కమిటీ సభ్యులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాలమహానాడు నాయకుల ముందస్తు అరెస్టులు

పాల్వంచ టౌన్, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త):



వర్గీకరణకు వ్యతిరేకంగామాల మహానాడు రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు మల్ల సుందర్రావు మరియు పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జిల్లా కో కన్వీనర్ ధార చిరంజీవి బయలుదేరి వెళుతుండగా పాల్వంచ పట్టణ ఎస్సై గారు అరెస్టు చేయడం జరిగింది.

# కమిషనర్ కు వినతి పత్రం అందజేత

పాల్వంచ టౌన్, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త):



పాల్వంచ స్థానిక పట్టణ పరిధిలో నూతనంగా కట్టినటువంటి డిజిటల్ లైబ్రరీ భవనం నిర్మించినప్పటికీ ప్రారంభించలేదని విద్యార్థులు మరియు పాఠకులు ప్రభుత్వ ఉద్యోగాలు దృశ్య విజ్ఞానం పెంపొందించుటకు ఈ గ్రంథాలయం ఎంతో ఉపయోగ పడుతుందని సకాలంలో భవనాన్ని ప్రారంభించి అందరికీ ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకురావాలని పాల్వంచ మున్సిపల్ కమిషనర్ గారికి బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠకులు నాయుడు రాము రాజు సోను తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా సీపీఐ శతవసంతాలు పండుగ జరుపుకుందాం: పాషా



పాల్వంచ, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

వాడవాడలా సీపీఐ శతవసంతాలు పండుగ జరుపుకుందాంని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ మండల, పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని, డిసెంబర్ 26న ప్రతి ఇంటి పై ఎర్రజెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగరపు శ్రీనివాసరావు, ఎండి అస్లాం, నరహరి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సీఎంకప్ లో జిల్లా క్రీడాకారులు తమ సత్తా చాటాలి



పాల్వంచ టౌన్, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

రాష్ట్ర సీఎం కప్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా బుధవారం రాత్రి కొత్తగూడెం రామచంద్ర కాలేజీ ఆవరణలో జరిగిన కబడ్డీ పోటీల్లో విజేతలకు కొత్వాల బహుమతులు అందజేశారు. పురుషుల విభాగంలో ప్రథమ బహుమతి టేకులపల్లి మండలానికి, రెండవ బహుమతి జూలూరుపాడు మండలానికి, మహిళల విభాగంలోమొదటి బహుమతి గుండాల మండలానికి, రెండవ బహుమతి పాల్వంచ మున్సిపాలిటీ విజయం సాధించాయి. ఈ కార్యక్రమంలో డీవైఎస్వో పరంధామరెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి యుగంధర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, ఉండేటి శాంతివర్ధన్, పలువురు ఫీజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ టౌన్, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి గురువారం సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజినికుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ద్వితీయ స్థానం - రాష్ట్రస్థాయి పోటీలకు ఇరువురు ఎంపిక

జూలూరుపాడు, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:





జిల్లాస్థాయి సీఎం కప్పు కబడ్డి టోర్నమెంట్ లో మండలానికి చెందిన టీం ద్వితీయ స్థానాన్ని పొందింది ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఇరువురు యువకులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన సూరారం గ్రామానికి చెందిన కొడెం సాయి, బచ్చల బాలు అనే యువకులిద్దరూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈనెల 27 నుండి జనవరి 2వ తారీఖు వరకు హైదరాబాదులో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో యువకులు ఆడనున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన యువకులను మండలాల్లోని వివిధ శాఖల అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య తదితరులు అభినందించారు.

## ఆయన మాకు దేవుడే ...



జూలూరుపాడు, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు ఆయనకు క్షమాపణ చెప్పాలంటూ బహుజన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న పార్లమెంటు సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ,అంబేద్కర్ అని ఈ మధ్యన అంబేద్కర్ పేరు జపించడం వ్యాసం అయిపోయింది అని అన్నిసార్లు లు భగవన్నామ స్మరణం చేసి ఉంటే 7 జన్మలలో స్వర్గం ప్రాప్తించేది ... వ్యాఖ్యానించడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.మాలాంటి కోట్ల మంది ప్రజలకు అంబేద్కర్ దేవుడనే విషయాన్ని మంత్రులు, మోదీ ప్రభుత్వం గుర్తెరగాలి. ఆయన దేవుడి కంటే తక్కువేం కాదు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు, పేదలకు అంబేద్కర్ మహాపురుషుడుఖి అని . అలాంటి నేతను అవమానించిన అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని ప్రధానిని ఆయన డిమాండు చేశారు. లేదంటే అమిత్ షానే స్వయంగా వైదొలగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యాసా నరేష్ , బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి , ఇడుపుల రాజు, బిఎస్పి పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి జెర్రిపోతుల నరేష్, సిపిఎం పార్టీ నాయకులు గార్లపాటి వెంకట్, గుండెపూడి మాజీ సర్పంచ్ చింత జగన్నాథం, రాములు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'బలగం' మొగిలయ్య మృతి పట్ల లకావత్ గిరిబాబు సంతాపం...

జూలూరుపాడు, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

బలగం సినిమాతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకుల లకావత్ గిరిబాబు సంతాపం తెలిపారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య వరంగల్లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారని ఆయన పేర్కొన్నారు. మొగిలయ్య కుటుంబ సభ్యులకు లకావత్ గిరిబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.






పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## పంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించాలి



ములకలపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు పేర్కొన్నారు. కార్మికుల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ హైదరాబాద్లోని ఇందిరాపార్క్వద్ద ఈనెల 17న అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి నిరాకరించడాన్ని కార్మికులు ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్మికులు ధర్నాలో పాల్గొనకుండా అనేకమంది గ్రామ పంచాయతీ కార్మికులను అరెస్టులు చేసి నిర్బంధించారని, కేసులు పెట్టారని అన్నారు. ఉద్యమాలను పోలీస్ల బెదిరింపులతో అణచివేయాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. వెంటనే కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కారంపూడి సాయిరత్న, వరక రుక్మాధరావు, మేకల రమేష్, సత్యనారాయణ, కోర్స వెంకటేష్, కుంజా నాగేష్, కడియం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వం ధ్యేయం

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ టౌన్, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

తెలంగాణా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ క్రీడల్లో భాగంగా గురువారం పాల్వంచ కేటీపీఎస్ కాలనీలోని ఇండోర్ స్టేడియం ఆవరణలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్వాల తోపాటు కేటీపీఎస్ 7 వ దశ చీఫ్ ఇంజినీర్ వెంకటేశ్వరరావు, 5, 6 దశల చీఫ్ ఇంజినీర్ ప్రభాకరరావు, ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసబాబు, డీవైఎస్వో పరంధామరెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బి యుగంధర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి కూడా ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతిరోజూ వ్యాయామం, నడకలతో పాటు ఆటలాడటం ద్వారా మనస్సుకు ఆరోగ్యమైన ప్రశాంతత చేకూరుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, 5, 6 దశల స్పోర్ట్స్ సెక్రటరీ వీరాస్వామి, డీఈ టెక్నికల్ శేఖర్, షటిల్ బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షులు ఇంటూరి రవికుమార్, ప్రధాన కార్యదర్శి సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్లను సందర్శించిన ఆరోగ్య శాఖ అధికారులు



**బోనకల్, ప్రభాతవార్త,,**

అసంక్రమిత వ్యాధుల గురించి పరిశోధన నిమిత్తం గురువారం మండల పరిధిలోని బోనకల్, చిరునోముల, గోవిందపురం గ్రామాలలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ నుండి డాక్టర్ మోగన్ , డాక్టర్ మాలతి, జిల్లా అధికారి డాక్టర్ రామారావు(పి ఓ ఎం సి డి) ఆయా గ్రామాల హెల్త్ సెంటర్లను సందర్శించారు. పరిశోధనకు సంబంధించి రికార్డుల పరిశీలన చేయుటకు వారు పరిశీలనకు వచ్చారని అన్నారు. ఈ మూడు సెంటర్లలో గల హైపర్ టెన్షన్, డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల లైన్ లిస్టు వారు వాడే మందుల జాబితా నెలనెలా ఫాలోఅప్ చేసిన విధానంను వారు పరిశీలించారు. లైన్ లిస్ట్ మైంటైన్ చేయుటకు గాను తగిన సూచనలు సలహాలు వారు అందించారు. అసంక్రమిత వ్యాధుల బారిన పడ్డ వారి యొక్క నెలవారి బిపి, షుగర్ కంట్రోల్లో ఉంటుందా లేదా అనే దానిపై వారి రీసెర్చ్ ఉండబోతున్నది కావున ఈ నేపథ్యంలో గురువారం కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,అలాగే ఆ పి హెచ్ సి లో గల సబ్ సెంటర్లను సందర్శించి ఇట్టి డేటాను తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి, సిహెచ్ఓ పి శ్రీనివాసరావు, ఎన్ సి డి సత్యనారాయణ, హెచ్ ఇ ఓ మురళీమోహన్, రమేష్, జిల్లా ఎన్సీడీ సూపర్వైజర్ ఉదయశ్రీ, నర్సింగ్ ఆఫీసర్ రమాదేవి, ఎన్సీడీ నర్సింగ్ ఆఫీసర్ డాక్టర్ కావ్య, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఏఎన్ఎంలు తిరుపతమ్మ, వాణి, మేరీ, ఎల్ టీలు యాకూబ్, నాగరాజు, డీఈఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఎర్రుపాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్రెడ్డి బనిగండ్లపాడు, జమలాపురం, తక్కెళ్లపాడు, భీమవరం గ్రామాలకు చెందిన బాధితులకు అందజేశారు. యన్నం కృష్ణకుమారికి రూ.25వేలు, మచ్చా శారదకు రూ.37500, పెద్దమల్ల రాంబాబు రూ.48వేలు, షేక్.ఫరీద్ రూ.35వేలు, షేక్.హుస్సేన్ రూ.38500, నర్మద లక్ష్మి రూ.2వేల చొప్పున రూ.2,09,000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శీలం ప్రతాప్రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

## రక్షణ చర్యలు విస్మరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాఇ

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:**

రక్షణ చర్యలు విస్మరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని యాదగిరి సత్తయ్య అధ్యక్షులు డిమాండ్ ఈరోజు ఉదయం మొదటి షిఫ్ట్ సుమారు 10గంటల సమయంలో శిరీవీది॥, డంపర్.నెం. 10759, డంపింగ్ ప్రదేశం నుండి క్రింద గ్రౌండ్ లెవెల్ పోవడానికి అధికారుల అతి ఉత్సాహం, రక్షణ చర్యలు అమలు చేయడంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం ద్వంద వైఖరిని ప్రదర్శిస్తూ ప్రాణాలను బలిగొంటున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు డంపింగ్ యార్డ్ కు సంబంధించిన రక్షణ చర్యలు పాటించుటకు నియమ నిబంధనలు ఉన్నప్పటికీ డంపింగ్ చేయటం నుండి చివరి వరకు సరియైన చర్యలు చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిలువుటద్దమని డిజియంఎస్ ద్వారా విచారణ జరిపించి బాధ్యులైన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. యాదగిరి సత్తయ్య అధ్యక్షులు, టీఎస్ పవన్ కుమార్ మొగిలిపాక రవి ఏరియా ఉపాధ్యక్షులు తదితరులు కోరినారు

## అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



**మధిర డిసెంబర్ 19 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మధిర దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం మధిర అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు వేల్పుల శివ, బొల్లెద్దు రాజేందర్, నీలం రమేష్ మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను తక్షణమే మంత్రివర్గం నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అమిత్ షా తక్షణమే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో అమిత్ షా పై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

## ఇందిరమ్మ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

## గ్రామాల్లో సర్వే పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి



**మధిర డిసెంబర్ 19 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ను భారత కంగా దురదగట్టిన పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి ఏ. శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం ఆయన మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో దరఖాస్తు దారుల జాబితాను అనుసరించి నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలలు సహకారం చేయాలని లక్ష్యంతో చేపట్టిన ఈ సర్వే పూర్తి చేసి సేకరించిన వివరాలను స్పష్టంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయాలని ఆయన సిబ్బందిని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల కొరకు గతంలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వే అధికారిని నియమించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు గ్రామ కార్యదర్శి బండి నాగేంద్ర బాబు, బిల్ కలెక్టర్ మరియమ్మ అంగన్వాడి టీచర్లు గుర్రం స్వరాజ్యలక్ష్మి. పగిడిపల్లి సావిత్రి కృపమ్మ. పంచాయతీసిబ్బంది పాల్గొన్నారు.

## జమలాపురం ఆలయ హుండీ ఆదాయం రూ.31.84లక్షలు

**ఎర్రుపాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం దేవాదాయశాఖ కమీషనర్ ఎం.వీరాస్వామి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 85రోజులకుగానూ రూ.31,84,525 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ సూపరింటెండెంట్ కె.విజయకుమారి, ఆలయ అర్చకులు, సిబ్బంది, శ్రీ సత్యసాయి సేవసమితి సభ్యులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రాహుల్ గాంధీ పై భౌతిక దాడి చేయడం హేయమైన చర్య

**బోనకల్. ప్రభాతవార్త,,**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మీద కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదు సహించదని, వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్ షా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ గారిని అవమానించిన తీరుపై పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు శాంతియుత మార్గంలో నిరసన తెలిపిన క్రమంలో కొందరు బిజెపి ఎంపీలు పార్లమెంట్ భవనంలోకి రాహుల్ గాంధీ గారిని రానివ్వకుండా, భౌతిక దాడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం ముమ్మాటికి సహించని చర్యని, బిజెపి ఎంపీలు రౌడీలు మాదిరిగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ గారి కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఎన్ని అవమానాలు అయినా భరించడానికి రాహుల్ గాంధీ గారు సిద్ధమని చెప్పడం కానీ సగటు అంబేద్కర్ వాదికి ధైర్యాన్నిచ్చే అంశమని. ఒంటెద్దు పోకడతో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, ఇది ముమ్మాటికి దేశ ప్రజలను అవమానించడమే అని అమిత్ షా నిరంకుశతత్వాని వీడి హుందాతనంగా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో దేశ ప్రజలందరూ పురవీధుల్లో బహిరంగ నిరసనకు తెలియజేస్తామని హెచ్చరించారు.

## పీహెచ్సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్



**ముదిగొండ ప్రభాతవార్త.**

జిల్లా వైద్య అధికారి డాక్టర్ కళావతి బాయ్ మరియు జిల్లా వాక్సినేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్ పీహెచ్సీ ముదిగొండ ని గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేసారు. పీహెచ్సీ లో వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఫార్మసీ స్టోర్, స్టాక్ రిజిస్టర్ లు, డెలివరీ రూమ్, వాక్సిన్ రూమ్ లు పరిశీలించారు.. మెడిసిన్ స్టాక్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలనీ చెప్పారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అరుణ, డాక్టర్ చంద్రప్రకాష్, ఫార్మసీస్ట్ సత్యవతి, స్టాఫ్ నర్స్ కుమారి పాల్గొన్నారు.

## సెయింట్ విన్సెంట్లో స్పెల్బీ పోటీలు

**ఎర్రుపాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక సెయింట్ విన్సెంట్ హైస్కూల్లో గురువారం విద్యార్థులకు స్పెల్బీ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి ఎం.విద్యాభారతి, ద్వితీయ బహుమతి ఏ.కార్తికేయ, తృతీయ బహుమతి ఏ.నాగపావని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాదర్ మాథ్యూ, పాదర్ జమిల్, పాల్గొన్నారు.

## అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి ఖమ్మంలో జాంబవ వారసుల నిరసన ర్యాలీ

ఖమ్మం డిసెంబర్ 19, ప్రభాత వార్త:

పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని జాంబవవారసులం ఖమ్మం ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ ప్రసాదించిన హక్కుల ద్వారా రాజకీయాల్లోకి ఆ పైగా అధికారంలోకి వచ్చి, మంత్రి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్ నే చులకన చేసి మాట్లాడుతూ తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్దుతున్నారని, ఈ వ్యాఖ్యలతో మోడీ దళితుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నామని కపట నాటకాలు ఆడుతూనే, తన సహచర మంత్రులతో, మనువాద వ్యక్తులతో ఇటువంటి విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం పట్ల, దళితుల పట్ల బీజేపీ పార్టీకి, ఆ పార్టీ నేతలకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మరికంటి కన్నారావు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు, దళిత బహుజన నాయకుడు జక్కుల రాజేష్, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపల అంబెడ్కర్, కేదాస్ కృష్ణ, నెమలి కిషోర్, మాతంగి అనిల్, వూటుకూరి నాగేశ్వరరావు, వరకాల నాగరాజు, తోళ్ల శ్రీను, కంభంపాటి రాజారత్నం, మహిళా సంఘం నాయకురాలు మామిడాల ఝాన్సీ, కాంపాటి ప్రభుదాస్, పల్లెపొంగు విజయ్, పరిమల రాము, మట్టే నగేష్, నేలమర్రి రామారావు, తప్పెట్ల భాస్కర్, కోట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## హద్దు రాళ్లు ను పీకివేసిన కేసులో నిందితులకు 3నెలల జైలు శిక్ష

ఖమ్మంక్రైమ్ డిసెంబర్ 19, ప్రభాత వార్త:

ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ళ గ్రామానికి చెందిన 1 దారా శేషయ్య (60) 2దారా నాగభూషణం (33) 3 దారా యల్లయ్య (26) 4 భొప్పిని శ్రీను (42) 5 చెరుకు పల్లి వెంకటేశ్వర్లు (44)చెరుకూరి లక్ష్మయ్య (48) లకు మూడు నెలలు జైలు శిక్ష తో పాటు ఒక్కొక్క రికి రెండు వేల రూపాయలు చొప్పున జరిమానా విధిస్తూ ఖమ్మం రెండవ అదనపు ప్రధమ శ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బిందుప్రియ గురువారం తీర్పు చెప్పారు కేసు వివరాలు పిర్యాది గంజి వెంకటేశ్వర్లు కథనం ప్రకారం గుదిమళ్ళ గ్రామంలో గల సర్వే నెంబర్ 159, 161 లో గల 26ఎకారాల భూమి కలదు. అట్టి భూమి ని మిషన్ భగిరథ వారు ఆక్రమించుకుంటారని, హైకోర్టు ను ఆశ్రయించగా హైకోర్టు ఉత్తర్వల ప్రకారం అగష్ట్ 31, 2016నాడు రెవిన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించినారు. అట్టి హద్దులను సెప్టెంబర్ 6, 2016 నాడు పై నిందితులు ట్రాక్టర్ తో రెవిన్యూ అధికారులు నిర్ణయించిన హద్దులను ధ్వంసం చేశారని, తమని అసభ్యంగా తిట్టారని, తమ భూమి లోకి అక్రమంగా చొరబడ్డారని ఖమ్మం రూరల్ పోలిసు లకు పిర్యాదు చేయగా పోలిసులు కేసు ను నమోదు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ ను ధాఖలు చేశారు. కేసు ను విచారించిన న్యాయాధికారి నిందితుల పై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ఒకటవ నిందితుడు దారా శేషయ్య కోర్టు కు హాజరు కాకపోవడంతో నాన్ బెయిల్ బుల్ వారెంట్ ను జారీచేశారు.

## పీఎం కుసుమ్ పథకానికి స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయాలి

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన గ్రామాలలోని గిరిజన రైతుల సౌకర్యార్థం పీఎం కుసుమ్ పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేస్తూ సబ్ స్టేషన్ మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న గిరిజన భూములను గుర్తించి సోలార్ విద్యుత్ యూనిట్లు నెలకొల్పే విధంగా సంబంధిత విద్యుత్ అధికారులు చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫారెస్ట్, కరెంట్, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, ఐకెపి సిబ్బంది సమన్వయంగా సబ్ స్టేషన్ మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న పోడు భూములకు సంబంధించిన గిరిజన రైతుల పట్టా భూములను గుర్తించి సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పే విధంగా చూడాలని అన్నారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా గ్రూపులకు సోలార్ విద్యుత్ యూనిట్లను అనువైన ప్రదేశాలలో మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మహిళలకు 90 బ్యాంకు రుణం లభిస్తుందని, 10 శాతం లబ్ధిదారుల వాటా ఉంటుందని, మెగా వాట్ ప్లాంట్ నుంచి ఏడాదికి సగటున 15 లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, సంవత్సరానికి 45 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని, ప్లాంట్ నిర్వహణ బ్యాంకు రుణం వడ్డీలు కలిపి సుమారు 20 లక్షలు ఖర్చులు పోను మరో 25 లక్షలు మిగులుతాయని ఆయన అన్నారు. ఈ మెగా విద్యుత్ ప్లాంట్ల వలన పర్యావరణ పరిరక్షణతో పాటు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం గిరిజన రైతుల పంట పొలాలకు సరిపడా విద్యుత్ అందించి రెండు పంటలు పండించడానికి దోహదపడవచ్చని అన్నారు. సంబంధిత అధికారులు మీ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు పట్టాలు అందించిన గిరిజన రైతుల కుటుంబాలలోని మహిళా సభ్యులు స్వయం సహాయక బృందాలలో గనక ఉంటే కనీసం నాలుగు ఎకరాల పొలం ఉంటే తప్పనిసరిగా మెగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అవసరమైతే సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూమిని లీజుకు అయిన తీసుకొని ఏర్పాటు చేయాలని అన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు వలన ఆ గ్రామాలలోని నిరుద్యోగులైన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడ 2005 ముందు ఉన్న వారిని గుర్తించి వారికి పోడు పట్టాలు అందించడానికి ఫారెస్ట్ అధికారులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ వేణు, ఏఈ మునీర్ పాషా, ఫారెస్ట్, వ్యవసాయం, విద్యుత్ శాఖ అధికారులు, ఐకెపి ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ అసిస్టెంట్‌లు గిరిజనుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త:

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలను ండి గిరిజనులు వస్తూ ఉంటారని వారి పట్ల మర్యాదపూర్వకంగా పలకరించి వారికి కావలసిన పనులు సకాలంలో చేసి పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం తన చాంబర్లో గ్రూప్ ఫోర్ ద్వారా జూనియర్ అసిస్టెంట్ గా నియమితులైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ కార్యాలయానికి కార్యాలయం పనులు వ్యక్తిగత పనులపై గిరిజనులు వస్తూ ఉంటారని వారికి కావలసిన పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కొత్తగా నియమితులైన అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, పరిపాలన అధికారి సున్నం రాంబాబు, జూనియర్ అసిస్టెంట్లు బండారు సాయిచంద్, ధారావత్ పవన్ కళ్యాణ్, శీలం భావన, టి. సూపర్ సజీవన్, అనిత కుమారి పాల్గొన్నారు.



## 22న స్వర (గాన) మాధురి

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 19 ప్రభాత వార్త:

మధుర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల102వ జయంతిని పురస్కరించుకొని స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వ ర్యంలో ఈ నెల 22న ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీత విభావరి జరుగుతుందని ఆ సంస్థ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమ రావు, ఆరేపల్లి పున్నయ్య, ప్రోగ్రాం కన్వీనర్ వంజా మాలతి తెలిపారు. ఘంట సాల యుగళ గీతాలైన ఆ పాత మధురాలను గాయకులు పురుషోత్తమరావు, పున్నయ్య, ఎస్వీ రమణ, మాలతి, సుధారాణి, శ్రీదేవి, సత్యానందం, ఆకుల గణ పతిరాజు, ప్రకాష్లు ఆలపిస్తారని పేర్కొన్నారు. ఈ సాంస్క ృతిక వేడుకలో భాగంగా పొదిలి వెంకటమ్మ స్మారక సేవాసంస్థ వ్యవస్థాపకులు పొదిలి వెంకటే శ్వర్లుచే ఖమ్మం గాన సంచలనం, అంతర్జాతీయ అవార్డు గ్రహీత వంజా మాల తికి ఘన సత్కారం జరుగుతుందని, అదే విధంగా ప్రైడ్ ఇండియా, జాతీయ స్వర్ణ నంది, సితార్, గౌతమి పురస్కారాల గ్రహీత ఆకుల గణపతిరాజుకు స్వర మాధురిచే గౌరవ బిరుదు ప్రదానం చేయబడుతుందని వివరించారు. ప్రత్యేక ఆకర్షణగా ఇంద్రనోమిక సంగీత నాట్యాలయ చిన్నారులచే అద్భుత నృత్య ప్రద ర్శన వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కళాప్రియులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## జిల్లా ప్రజాపరిషత్ డిప్యూటీ సిఇఓ గా నాగపద్మ

ఖమ్మం డిసెంబర్ 19 ప్రభాత వార్త:

ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ డిప్యూటీ సిఇఒ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నాగపద్మజ, గురువారం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## అమిత్ షాను అరెస్టు చేసి బర్తరఫ్ చేయాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కేంద్ర మంత్రి అమిత్ షాను అరెస్టు చేసి బర్తరఫ్ చేయాలని, లేదంటే ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ గురువారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొ



న్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అమిత్ షా కేంద్ర హోం మంత్రి పదవిని అనుభ`విస్తు న్నారని, భారత రాజ్యగం ద్వారా పెట్టిన భిక్షతోనే మంత్రి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్‌ని అవమానించడం ఆయన ఆత్మ సాక్షిగా చేసిన ద్రోహమేనని అన్నారు. సాక్షాత్తు రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానించడం రాజ్యాంగ విరుద్ధమేనని అభిప్రాయపడ్డారు నిరీక్షణ నిరక్షరాశులకు కూడా అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగ నిర్మాత అని సుపరిచితమేనని, కానీ కేంద్ర హోం మంత్రి స్థాయిలో ఉండి అనాలోచితంగా, అర్థరహిత వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి అమిత్ షా పై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డిఎం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



నేడు ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం కలదని భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి తెలియజేశారు. ఆర్టీసీ డీపో సమస్యల పై మాట్లాడదలచిన వారు ఫోన్ నెంబర్ 9959225960ను ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు సంప్రదించి తమ సమస్యలను తెలియజేయాలని కోరారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన జ్వాల...

### దిష్టిబొమ్మలను దహనం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు

### రాజ్యాంగ నిర్మాతను గౌరవించలేని అమిత్ షా పదవ నుంచి తప్పుకోవాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్

ఖమ్మం ప్రభాతవార్త

ప్రత్యేక ప్రతినిధిభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్దేశించి పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అమిత్ షా దిష్టిబొమ్మలను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశాయి. పార్లమెంటులో అమిత్ షా బిఆర్ అంబేద్కర్ను ఉద్దేశించి ఈమధ్య అంబేద్కర్ అంటూ ఆయన పేరును జపించడం ఫ్యాషన్ గా మారింది ఆ పేరుకు బదులుగా దేవుడు జపం చేస్తే స్వర్గ ప్రాప్తి అవుతుంది అంటూ అంబేద్కర్ను హేళన చేసే విధంగా అమిత్ షా రాజ్యసభలో మాట్లాడిన విషయం తెలిసిందే.. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తో సహా ఇండియా కూటమిలోని రాజకీయ పార్టీలు ,అంబేద్కర్ సంఘాలు ,అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమిత్ షా అహంకారపూరితంగా మనువాద సిద్ధాంత అభిమానిగా అంబేద్కర్ వ్యతిరేకిగా మాట్లాడారని ఈ వ్యాఖ్యలను దేశ ప్రజలు సహించరని కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశానికి ఒక దిశా నిర్దేశం చేస్తూ ఉత్తమ రాజ్యాంగాన్ని రచించడంలో కీలక భూమిక పోషించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ఆయన అన్నారు. అనేక అసమానతలను రూపుమాపుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ , దేశంలోని కోట్లాదిమంది ప్రజలకు దేవుడితో సమానమైన వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. అదే బిజెపిలో ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేసిన ఎల్కే అద్వానీ ,వాజ్పేయితో సహా ప్రజాదరణ కలిగిన నాయకులను సైతం గౌరవించే తత్వం లేని అమిత్ షా బిఆర్ అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడడం సహించరానిది అన్నారు. బిజెపి అహంకార ధోరణిని ప్రజలు గమనిస్తున్నారని, అందుకే మొన్నటి ఎన్నికల్లో పరిమితమైన స్థానాలను ఇచ్చిన ప్రజలు రానున్న కాలంలో ఘోరంగా ఓడిస్తారని ఆయన జోస్యం చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఆధారంగానే హోం మంత్రిగా పదవిలో కొనసాగుతున్న అమిత్ షా అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడినందున ఆయన జాతికి క్షమాపణ చెప్పాలని ,ఆ పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో అదాని అరెస్టు అంశంతో సహా విపక్షాలు సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి చర్చను పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగంగానే అమిత్ షా కుట్రపూరితంగా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ సేవల జిల్లా అధ్యక్షులు ఎస్ డి గౌస్, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, టి పి సి సి సభ్యులు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కాంగ్రెస్ కార్పొరేటర్లు మల్లీ వెంకటేశ్వర్లు లకావత్ సైదులు నాయక్ , వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## 49వ డివిజన్లో చెట్టు నరికినందుకు 10వే లు ఫైన్

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 19 ప్రభాత వార్త

మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ 49 లో చెట్టు నరికినందుకు గాను యజమాని పై మున్సిపల్ అధికారులు హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక గారు సానిటరీ సూపర్వైజర్ భీమయ్య గారు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఇంజనీర్ డిఆర్ఎఫ్



సిబ్బందితో కలిసి 10,000 జరిమానా విధించడం జరిగినది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను నరకడం వంటి చర్యలు పర్యావరణానికి నష్టం కలిగించే కారణంగా చెట్లు నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని మున్సిపల్ కమిషనర్ గారు ఆర్టికల్చర్ ఆఫీసర్ రాధిక తెలియజేయడం జరిగినది . ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో చెట్లు మొక్కలు పెంచడానికి ప్రత్యేక కార్యచరణ చేపట్టి కార్పొరేషన్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటడం చెట్లు పెంచడం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఒక మొక్క చెట్టుగా మారటానికి చాలా సంవత్సరాలు టైం పడుతుంది ఆ మొక్క పెరగడానికి మున్సిపల్ సిబ్బంది చాలా మంది చాలా రకాలుగా కష్టపడుతూ ఉంటారు నీళ్లు పెట్టడం సంరక్షించడం లాంటివి చేపట్టి మొక్కల్ని బతికిస్తున్నారు . అందువల్ల ఎవరు మొక్కలను గాని చెట్లను గాని నరకడం గాని తొలగించడం గాని చేయొద్దని కమిషనర్ గారు మరియు హార్టికల్చర్ ఆఫీసర్ గారు ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలందరికీ తెలియజేయడం జరిగినది సాధ్యమైనంతవరకు మొక్కల్ని పెంచుతూ పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు మొక్కలు పెంచడం వల్ల పర్యావరణానికి చాలా ఉపయోగాలు ఉన్నందున అందరూ సాధ్యమైనంతవరకు మొక్కల్ని పెంచేలా ఉన్న చెట్లని కాపాడుకోవాలని అన్నారు.

# వరి కొయ్యలను కాల్చకుండా భూసారాన్ని పరిరక్షించుకుందాం

### వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి

### వరి కొయ్యలను, పత్తి కట్టెను కాల్చడం ద్వారా జరిగే నష్టాలపై రైతులకు అవగాహన

రఘునాధపాలెం డిసెంబర్ 19 ప్రభాత వార్త

వరి కొయ్యలను, పత్తి కట్టెను పొలాలు, చేనులలో కాల్చడం వలన భూసారాన్ని కోల్పోవడంతో పాటు వాతావరణ కాలుష్యం, మనుషుల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి అన్నారు.వీవీ పాలెం క్లస్టర్ లో వరి కొయ్యలను, పత్తి కట్టెను పొలాలలో కాల్చడం వల్ల జరుగు అనర్థాలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శిరిణ్మయి మాట్లాడుతూ.. వానాకాలంలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే పంటల్లో వరి, పత్తి ప్రధానమైనవి అన్నారు. సాగు చేసే పంటల్లో సుమారు 8090 శాతం పంట వ్యర్థాలు అవశేషాలు వరి, పత్తినుండిఉత్పత్తిఅవుతున్నాయి. సుమారుగా ఒక హెక్టార్లో పండించిన వరి నుండి 67.5 టన్నులు, పత్తి నుండి 23 టన్నులు ఉత్పత్తి అవుతున్నాయి. పంటలు కోసిన 3040 వరి కొయ్యలను, 9095 పత్తి మోళ్లనుకాల్చడంజరుగుతుందన్నారు పంట అవశేషాలను తగలబెట్టడం వలన జరిగే నష్టాలు" ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కార్బన్ కోల్పోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్, 199 కిలోల బూడిద, 2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయు కాలుష్యం అవుతుందన్నారు. మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు కలిగించే క్యాన్సర్ కారకాలు విడుదలవడంజరుగుతుందన్నారు. మండే అవశేషాల నుండి వచ్చే వేడి నేల ఉష్ణోగ్రతను పెంచి నేలలో ఉండే ప్రయోజనకరమైన సూక్ష్మ జీవులు మరణిస్తాయన్నారు.. గ్రీన్ హౌస్ వాయువులు, ఇతర విష వాయువులు విడుదలైన వాతావరణంలో మార్పులు జరగటం అవుతుందన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి. స్వల్పకాలిక వరి రకాలను ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలోనే కలియదున్నాలన్నారు. వరిగడ్డిని తొందరగా 15 నుండి 20 రోజులలోపు కుల్లడానికి సింగిల్ సూపర్ పాస్పేట్ లేదా సూక్ష్మజీవుల ద్వారా తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంటను వేసుకోవచ్చన్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని, పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలని, తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్పేట్ చల్లడం ద్వారా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చన్నారు. ఒక హెక్టారు పత్తి పంట నుండి సుమారుగా 2 టన్నుల అవశేషాలు ఉత్పత్తి అయితే, కాల్చడం వలన 12.4 20 కిలోల నత్రజని, 1.6 కిలోల భాస్వరం, 12.213.6 కిలోల పొటాష్ భూమికి అందకుండా వృధా అవుతుంది గనుక ప్రత్తి మోళ్లను రోటవేటర్ లేదా షెడ్డర్ తో భూమిల్లో కలియదున్నాలన్నారు. ఈ విధంగా ఎంతో విలువైన పంట అవశేషాలను తగలబెట్టకుండా వ్యవసాయంతో సద్వినియోగం చేయడం ద్వారా ఇటు భూసారం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గి, ఎరువుల మోతాదును తగ్గించుకొని, ఖర్చు తగ్గే విధంగా లాభసాటిగా మార్చుకోవాలని ఏఈఓ శిరిణ్మయి రైతు సోదరులకు వివరించారు.



## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమీషా వెంటనే రాజీనామాచేయాలి

### కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 19 ప్రభాత వార్త

ఖమ్మం జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ ఆధ్వర్యంలో గురువారం పూలమాల వేసి నిరసన తెలిపారు. అనంతరం వా రు మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమీషాని కేంద్ర మంత్రి పదవినుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని తక్షణమే భారతదేశ ప్రజలకు అమీషా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దల చంద్రయ్య మాదిగ సగ్గుర్తి కోటేశ్వరరావు మాదిగ కనకపుడి వీరస్వామి మాదిగ బొడ్డు వెంకయ్య బాబు మాది గ మాదిగ మహిళ రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శ్యామల మాదిగ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ నంద్రు వెంకన్న మాదిగ గురుమూర్తి మాదిగ సుమన్ మాదిగ పాల్గొన్నారు



## కమిషనర్ ను కలిసిన వార్డు ఆఫీసర్లు

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 19 ప్రభాత వార్త

ఇటీవల గ్రూప్ 4 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి వార్డ్ ఆఫీసర్లుగా ఎంపికైన వారిలో 43 వార్డ్ ఆఫీసర్లు ముగ్గురు జూనియర్ అకౌంటెంట్స్ ఖమ్మం కార్పొరేషన్ కి ఇవ్వగా, గురువారం 15 మంది వార్డ్ ఆఫీసర్ల , 1 జూనియర్ అకౌంటెంట్ గురువారం జాయిన్ అయి కమిషనర్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.







# మీ పల్లె బాగుపడాలంటే ప్రజాశాంతి పార్టీని గెలిపించాలి

## - డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలను నిలబెట్టుకుందాం
## - మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కేఏ.పాల్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19 :*

మీ గ్రామం బాగుపడాలంటే ప్రజాశాంతి పార్టీని గెలిపించాలని, వందరోజుల్లో అభివృద్ధి చేసిచూపిస్తానని ఆపార్టీ వ్యవస్థాపకులు కేఏ.పాల్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో నిర్వహించిన ప్రజాశాంతిపార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రపంచం నుంచి పల్లెకు కేఏ.పాల్ ప్రయాణం చేస్తున్నారని అన్నారు. ప్రతి పల్లెలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఎంతో మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ప్రజాశాంతి పార్టీ ఆధ్వర్యంలో పోటీచేసిన అభ్యర్థులను పార్టీలకు అతీతంగా



సర్పంచ్‌లుగా గెలిపిస్తే వందరోజుల్లో గ్రామాలను అభివృద్ధిచేసి చూపిస్తానన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తైనప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, పల్లెల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రతిగ్రామంలో రోడ్లు ఘోరంగా ఉన్నాయని, ప్రజలకు సరైన వైద్యసేవలు కూడా అందడంలేదన్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పులు చేస్తే మరో లక్షకోట్ల అప్పు కాంగ్రెస్‌ప్రభుత్వం చేసిందన్నారు. అత్యధిక శాతం ఉన్న బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు అధికారంలోకి రావాలంటే మీ ఓటు మీరే వేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణ బీఆర్.అంబేద్కర్ ఆశయాలను నిలబెట్టుకుందామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మంచివాడే కానీ సోనియాగాంధీ చెప్పినట్లే చేస్తాడని, అబద్ధాలతోనే ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల తెలంగాణగా మారిందన్నారు. మీ గ్రామాలు బాగుపడాలంటే ఖచ్చితంగా ప్రజాశాంతి పార్టీనే గెలిపించుకోవాలన్నారు. 2025 జనవరిలో మళ్లీవస్తానని, మీకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కావాలా.. ప్రజాశాంతి పార్టీ కావాలో మీరే నిర్ణయించుకోవాలన్నారు. పల్లెల అభివృద్ధిని కోరుకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజాశాంతిపార్టీని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాశాంతి పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో ప్రమాదం: ఒకరి మృతి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో గురువారం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. కొత్తగూడెంకు చెందిన మూల్‌చంద్(60) డంపర్ ఆపరేటర్‌గా మణుగూరు ఏరియాలో పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం ఫస్ట్‌షిఫ్ట్‌లో విధుల్లో భాగంగా 100టన్స్ సామర్థ్యంగల డంపర్‌తో మట్టి అన్‌లోడ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు డంపర్ పల్టీకొట్టింది. దీంతో మూల్‌చంద్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదవిషయం తెలిసిన వెంటనే మృతదేహాన్ని ఏరియా సింగరేణి ఆస్పత్రికి తరలించారు. ఏరియా అధికారులు, కార్మికసంఘాల



నాయకులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతునికి నలుగురు పిల్లలు ఉన్నారు. మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**- ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలి : కార్మికసంఘాల నేతలు**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో జరిగిన ప్రమాదంలో డంపర్ ఆపరేటర్ మూల్‌చంద్ చనిపోయాడని, ఈ ప్రమాదంపై సమగ్రదర్యాప్తు జరపాలని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులతో పాటు అన్ని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మణుగూరు ఏరియా సింగరేణి ఆస్పత్రిలో మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మృతుని కుటుంబానికి యాజమాన్యం అన్నిరకాలుగా న్యాయం చేయాలని, కుటుంబంలో ఒకరికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.త్యాగరాజన్, వి.కృష్ణంరాజు, వై.రాంగోపాల్, గట్టయ్య యాదవ్, వి.వెంకటరత్నం, నాగెల్లి వెంకటేశ్వర్లు, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

## - జిల్లా కలెక్టర్ ని జితేష్ వి. పాటిల్...

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరం లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి పక్కల ఉన్న గ్రామాలలో పోలీసు కళా బృందాల




ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను

అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారికి సూచించారు ట్రాఫిక్ నియంత్రణకు పనిచేసే ట్రాఫిక్ కానిస్టేబుల్ మైకులు మరియు కూలింగ్ హెల్మెట్లు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. ఇల్లందు క్రాస్ రోడ్ లో లైటింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ శాశయ్య, నేషనల్ హైవేస్ ఈ ఈ యుగంధర్, జిల్లా వైద్య శాఖ అధికారి



గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు.

భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం, డి సి హెచ్ ఎస్ రవిబాబు మరియు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదలచేయాలి




*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19 :*

రాష్ట్రప్రభుత్వం వెంటనే ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని మణుగూరు ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్కే.వహీద్, జశ్వంత్‌లు డిమాండ్ చేశారు. గురువారం మణుగూరులో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి స్కాలర్‌షిప్పులు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్‌కుమార్, కిషోర్, షాకీర్‌పాష తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19 :*

ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న మాలమహానాడు, మాలల ఐక్యవేదిక నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆసంఘాల నాయకులు బూర్గుల సతీష్, నీలం పార్వతి, వేర్పుల నరేష్‌లు అన్నారు. గురువారం వారు మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడిన మాటలను వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు, మాలల ఐక్యవేదిక నాయకులు బూర్గుల సంజీవరావు, మద్దెల భద్రయ్య, వేమూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు పీకేఓసీ-2 ప్రమాదానికి యాజమాన్యమే బాధ్యతవహించాలి

## - సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో జరిగిన ప్రమాదంలో ఆపరేటర్ మూల్‌చంద్ మృతిచెందాడని, ఈ ప్రమాదానికి యాజమాన్యమే పూర్తిబాధ్యత వహించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీ యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. పీకేఓసీ-2 డంప్‌యార్డులో డంపర్ అన్‌లోడ్ చేసే దగ్గర డంపర్‌కు బర్మ్(కట్ట) ఏర్పాటుచేయలేదని దానివల్లనే డంపర్ రివర్స్‌లో వెళ్లేటప్పుడు పల్టీకొట్టి ప్రమాదం జరిగిందన్నారు. ఇటీవల యాజమాన్యం డంపర్‌ఆపరేటర్లపై విపరీతమైన ఒత్తిడి పెంచుతుందని ప్రమాదానికి అదికూడా కారణమేనని అన్నారు. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగుచర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు.

# సిహెచ్పిలో రక్షణ బృందం పర్యటన

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో ఈ నెల 19 నుండి 21 వరకు నిర్వహించనున్న 55వ వార్షిక రక్షణ భద్రత పక్షోత్సవాలలో భాగంగా గురువారం సిహెచ్పిలో రక్షణ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జియం వీసం కృష్ణయ్య మాట్లాడుతూ పనిలో ప్రతి రోజూ అప్రమత్తతతో ఉంటూ రక్షణతో కూడిన అధిక బొగ్గు రవాణా చేయాలని, సిహెచ్పిలో ఇప్పటివరకు ఒక్క ప్రమాదం కూడా జరగలేదని ్ష ఆక్సిడెంట్ మైన్ గా నమోదైందన్నారు. బొగ్గు రవాణా సైతం ఏరియా ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం రక్షణబృందం చీఫ్ గెస్ట్ దిలీప్ కుమార్ డిడియంఎస్ కన్వీనర్ యం. తిరుమలరావు,



జియం, సిహెచ్పి ఇ అండ్ యంలు మాట్లాడుతూ రక్షణ సూత్రాలు ఎల్లప్పుడు పని, మది, బొగ్గు రవాణాలో ముందుఉండాలని, రక్షణతో బొగ్గు రవాణాలో చేసినందుకు ఉద్యోగులను అబినందించారు. ఈ సిహెచ్పి అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. అనంతరం రక్షణ బృందం సభ్యులు సిహెచ్పిలోని పని ప్రదేశాలను పరిశీలించారు. ఉద్యోగులందరూ రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, సిహెచ్పి రాజు డిజియం, ఇ అండ్ యం జే.క్రిష్టఫర్, డా. మల్లారెడ్డి వి.మహేంద్ర నాథ్, బి.హనుమాన్ గౌడ్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నాయకులు మహబూబ్, అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బస్ డిపో సమస్యలపై మంత్రికి ఎమ్మెల్యే వినతి



ఇల్లందు, డిసెంబర్ 19, ప్రభాతవార్త: ఇల్లందు ఆర్టీసీ బస్ డిపోలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, కొత్త బస్ సర్వీస్ లు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందించారు. ఇల్లందు బస్ డిపోను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కనకయ్య తెలిపారు. బస్ డిపోకు నూతన బస్సు సర్వీసులు కేటాయింపు లేకపోవడంతో నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాల గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే బస్ సర్వీస్ లను పెంచి రవాణా, కార్గో వంటి సేవలను అందించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, మూల మధుకర్ రెడ్డి, ప్రవీణ్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, రాజేష్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వంచే మున్సిపాలిటీకి ప్రశంసలు

ఇల్లందు టౌన్, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వంచే ఇల్లందు మున్సిపాలిటీకి ప్రశంసలు రావడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బుక్ లేట్ నందు ఇల్లందు మున్సిపాలిటీ గురించి ప్రత్యేకంగా ముద్రించిందని పేర్కొన్నారు. ఇల్లందు జనాభా సుమారు 40,000, ఎస్బియం 2.0 (స్వచ్ఛ భారత్ మిషన్ 2.0) కింద, నగరంలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి మూల వర్గీకరణ, హోమ్ కంపోస్టింగ్, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం వంటి కార్యక్రమాలు ప్రారంభించబడిందన్నారు. వ్యర్థాలను తగలబెట్టడం వంటి సమస్యలపై కూడా పట్టుదలతో పనిచేయడం ప్రారంభించబడిందని పేర్కొన్నట్లు తెలిపారు. సీఎస్ఈ (సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్) శిక్షణ తర్వాత యెల్లందు తన వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను బలపరచడం ద్వారా కేంద్రీకృత వ్యర్థ ప్రాసెసింగ్, సమర్థవంతమైన విధానాలను అమలు చేయడంపై దృష్టి పెట్టిందని తెలిపారన్నారు. ఈ చర్యలు ఘన వ్యర్థాల వర్గీకరణ, ప్రాసెసింగ్ను మెరుగుపరచడం ద్వారా ప్లాస్టిక్



CERTIFICATE
OF APPRECIATION
THE CHANGEMAKERS' CONCLAVE 2024
Yellandu Municipality
Telangana

ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాయని, వ్యర్థ ప్రాసెసింగ్ ద్వారా ఆదాయం సేకరణ, ముఖ్యంగా వడపోత చేయబడిన పొడి, తడి వ్యర్థాల నుంచి, ఇల్లందు వ్యర్థ నిర్వహణ వ్యూహంలో ప్రధాన భాగంగా మారిందని పేర్కొన్నారన్నారు. సమాజం భాగస్వామ్యంతో పాటు బలమైన వ్యర్థ ప్రాసెసింగ్ మెకానిజంల ద్వారా, ఇల్లందు శుభ్రంగా, హరిత నగరాల కోసం కృషి చేస్తున్న ఇతర పట్టణ స్థానిక సంస్థలకు ఒక మోడల్గా నిలిచిందని తెలిపినట్లు పేర్కొన్నారు.

## జాతీయస్థాయిలో ఇల్లందు మున్సిపాలిటీకి గుర్తింపు

ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లందు మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. 2021 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ క్యాటగిరిలో జాతీయ స్థాయి అవార్డుకు మున్సి పాలిటీ ఎంపికైంది. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్షన్ ప్లానింగ్ ఈవెంట్ నందు దేశంలోని 4,633 మున్సిపాలిటీలు పోటీ పడగా అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 100 మున్సిపాలిటీను కేంద్రం ఎంపిక చేసింది. ఎంపిక చేసిన మున్సిపాలి టీలలో ఇల్లందు మున్సిపాలిటీ ఉండడం చాలా గర్వకారణమని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇల్లందు మున్సిపాలిటీ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహార్ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్ తదితర అం శాలపై కేంద్ర ప్రభుత్వానికి ఇల్లందు మున్సిపాలిటీ నందు ఏవిధంగా కార్య చరణ రూపొందించి చేస్తున్నామనే అంశాలను కేంద్ర ప్రభుత్వానికి వివ రించిన ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయులను రప్పించండి... మాకు పాఠాలు చెప్పించండి...



కామేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త: గత 9రోజులుగా మాకు పాఠాలు బోధించేవారు లేరు... మా పంతులమ్మలు మాకు కావాలి... మాకు విద్యా బోధన జరగాలని గురువారం కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలోని కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థునీలు నిరసన వ్యక్తం చేశారు.విద్యాలయం కు చెందిన ఉపాధ్యాయులు తమను రెగ్యూలర్చెయ్యాలని కోరుతూ గత 9రోజులుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరవధిక నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల గోస కస్తూర్బా విద్యాలయం బాలికల పాలిట శాపంగా మారింది.అనేక సంవత్సరాలుగా తక్కువ జీతభత్యంతో పని చేస్తున్నామని, రాజ్యాంగబద్ధంగా పనికి తగ్గ వేతనం విధానంతో తమ శ్రమకు తగ్గ ఫలితంతో వేతనాలు పెంచాలని సమ్మె సైరన్ మోగించి ఉపాధ్యాయులు బోధించడానికి రావడం లేదు.సిలబస్ ముగించడానికి రోజులు దగ్గర పడుతున్నాయి.కామన్ ఎగ్జామ్స్ పరీక్షల రోజులు కూడా దగ్గరకు వస్తున్నాయి.10వ తరగతి విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ రోజులు వెళ్ళదీస్తున్నారు.మా బడికి పాఠాలు బోధించడానికి మా ఉపాధ్యాయునీలను పంపించాలని కోరుతూ విద్యార్థులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించి సమస్య పరిష్కారం అయ్యేలా భవిష్యత్తు కాపాడేలా చూడాలని విద్యార్థులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకం తీసుకొచ్చిందన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి సర్వే అధికారులు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఎవరు కూడా నష్టపోకుండా సర్వే సక్రమంగా నిర్వహించాలని సూచించారు. 76 జీవో పట్టాలతోనే కాకుండా సాదాబాయినమతో కూడా సర్వే నిర్వహించాలని కోరారు. కొంతమంది ప్రజలకు మీ వార్డు అధికారి దగ్గర మీ పేరు రాకపోతే వేరే వార్డులో అధికారి దగ్గర పేరు వచ్చినట్టయితే మీ ఇంటికి వచ్చి సర్వే నిర్వహించాలన్నారు. సర్వే నిర్వహించేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ మురళి, 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సుధీర్, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలి

కామేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త: జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి.పుల్లయ్య కామేపల్లి, కొత్తలింగాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.ధాన్యాన్ని తూర్పార పట్టి కనీస నాణ్యత ప్రమాణాలు పాటించి 17శాతం తేమ వచ్చే వరకు ఆరబెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.కాటాలు వేసిన బస్తాలను లారీల ద్వారా కేటాయించబడిన రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని ఇటు సివిల్ సప్లైస్ అధికారులకు, అటు ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇన్చార్జీలను కోరారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి, బి.కిషోర్బాబు, బి.శ్రీకన్య, రైతులు అజ్మీర చిన్న, అజ్మీర అనిల్, అజ్మీరా లక్ష్మణ్,గాదె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎ పి జి వి బి జనవరి నుండి టి జి వి బి

**- ఆందోళన వద్దంటున్న అధికారులు**

**- యధాతదంగా బ్యాంక్ లావాదేవిలు**

*దమ్మపేట రూరల్, , ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకొని దాదాపుగా పుష్కర కాలం గుడుస్తున్నప్పటికి రాష్ట్రంలో మాత్రం గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అనే పేరు అలాగే కొనసాగుతుంది. దీనిపై ప్రత్యేక రాష్ట్రం సాధించిన క్రొత్త రోజుల్లో అనేక మంది ఉధ్యమకారులు పేరు మార్చాలని, తెలంగాణ బ్యాంక్ గా మార్పు చేయాలని ఎన్నో ప్రకటనలు చేశారు. కానీ ఏమీ జరగలేదు. అలాగే కొన్ని విశ్వవిద్యాలయాలకు కూడా తెలంగాణ పేరును మార్చారు. బ్యాంకింగ్ వ్యవస్థ కూడా తన వెసులుబాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ను జనవరి నుండి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ గా రూపకల్పన చేయనున్నట్లు దమ్మపేట బ్రాంచి మేనేజర్ ఎల్. రవికుమార్ గురువారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 వతేదీ నుండి 31 వతేదీ వరకు ఎపిజివిబి



బ్రాంచిలలో వినియోగదారులకు ఎటువంటి బ్యాంక్ లావాదేవిలు జరగవని ,దాదాపుగా నాలుగు రోజులుగా బ్యాంక్ సేవలు నిలిచి పోతాయని తెలిపారు. వినియోగదరారులకు అవసరమైన నగదు లావాదేవిలను ఈ లోగా పూర్తి చేసుకోగలరని తెలిపారు. పోన్‌ఫే యాప్ ద్వారా కూడా నగదు బదిలీలు నిలిచిపోతాయని, ఆన్‌లైన్ ట్రాన్స్ఫర్స్ అన్నీ నిలిచిపోతాయని తెలిపారు. కాబట్టి వినియోగదారులు బ్యాంక్ పేరు మార్పు విషయంలో సహకరించగలరని కోరారు. ఇప్పటికే హైదరాబాద్, రంగారెడ్డి, తదితర ప్రాంతాలలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ గా కొనసాగుతుందని, వరంగల్ రీజియన్ క్రింద ఉన్న కొన్ని బ్యాంక్ లకు మాత్రమే ఆంద్రా




పేరుతో కొనసాగుతుందన్నారు. దీనినికూడా కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం రిజర్వు బ్యాంక్ కు అనుసందానంగా మొత్తంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ వ్యవస్థలను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పట్టణం, పల్లె అనే భేదం లేకుండా ఎక్కడైనా వినియోగదారులు తమ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవచ్చునని తెలిపారు. దీనివలన వినియోగదారుల ఖాతాలలో ఎటువంటి మార్పులు రావని, తమ ఖాతాలలోని డేటా ఎప్పటిలాగానే ఉంటుందని, దీనివలన వినియోగదారులు ఎటువంటి అపోహలు చెందనవసరంలేదన్నారు. డ్వాక్రా మహిళలు కూడా ఎప్పటిలాగానే తమ బ్యాంక్ ఖాతాలను సరిచూసుకోవచ్చునన్నారు.

## అమిత్‌షా వ్యాఖ్యలకు సిపిఎం ఖండన



*దమ్మపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

పార్లమెంట్ సాక్షిగా హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసి అనుచిత వ్యాఖ్యలను మండల సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై హోంమంత్రిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన అమిత్‌షా అంబేద్కర్‌పై అహంకార పూరితంగా మాట్లాడారని అన్నారు. కుల మత అహంకారంతో అంబేద్కర్ ఏమైనా దేవుడా ఆయనను పదే పదే స్మరిస్తున్నారు మీకు పుణ్యం కావాలంటే హిందు మతంలో ఏదో ఒక దేవుడిని స్మరిస్తే ఏడు జన్మల వరకూ పుణ్యం వస్తుందని ఎగతాళి చేస్తూచేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అమిత్‌షాను హోంమంత్రి పదవిని సస్పెండ్ చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, పిట్టల అర్జున్, కేశవులు, పిల్ల నాయుడు, కొప్పుల శ్రీను, శోభన్‌బాబు, నరసారావు, పెనుబల్లి నానారావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ

*కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*



కామేపల్లిలో కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ ఎన్నమాల శ్యాంసుందర్, ప్రనూష దంపతులు గురువారం దివ్యాంగులకు దుప్పట్లు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కామేపల్లి, రామకృష్ణాపురం,గోపాలపురం తదితర గ్రామాలకు చెందిన 10మంది దివ్యాంగులకు వాటిని పంపిణీ చేశారు.రానున్న రోజుల్లో కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరికొన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పాస్టర్ శ్యాంసుందర్ ఈ సందర్భంగా తెలిపారు.కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలికాలం దృష్ట్యా అవసరమైన దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం పట్ల దివ్యాంగులు కృత్జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమలో సంఘస్తులు రామళ్ళ రామ్మూర్తి,దివ్యాంగులు పెరుగు సైదులు,బి.శంకర్,కిట్టు,వీరన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు



*దమ్మపేట రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

:తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లో జరుగుతున్న ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా మండలపరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ ,విద్యార్థులకు ఇంధన పొదుపు పై వ్యాస రచన , చిత్ర లేఖనం పోటీలు గురువారం నిర్వహించారు .అనంతరం విద్యార్థులకు ఇంధన పొదుపు పై అవగాహన కల్పించడం జరిగినది.టిజిఆర్ఇడిసిఓ మేనేజర్ మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంధన పొదుపు పై నిర్వహించిన చిత్రలేఖనం ,వ్యాసరచన పోటీలలో చిత్రలేఖనంలో జీవన్ కుమార్ ( ప్రధమ ),సౌమ్య మాధురి ( ద్వితీయ ),పార్ధు (తృతీయ ),వ్యాసరచన పోటీలో జ్యోషిత ( ప్రధమ ),విజయ్ కుమార్ ( ద్వితీయ ),ప్రదీప్ ( తృతీయ ) బహుమతులను సాధించారు .గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ అలీ, హనుమంతరావు, విజయ శేఖర్ రెడ్డి( చిన్ని ) ,రమణాచారి, సాయిరాం ,ఉపాధ్యాయులు, ఇంధన వనరుల అభివృద్ధి సంస్థఖమ్మం సిబ్బంది పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రలోభాలకు గురికావద్దు

*దమ్మపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురై దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఎంపిడిఓ రవీంద్ర గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. అయితే ఇట్టి సర్వేను ప్రభుత్వ ఉద్యోగులైన పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు మొబైల్ యాప్ ద్వారా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి సర్వేను ఇందిరమ్మ కమిటి పర్యవేక్షణలో గ్రామాల్లో జరుగుతుందని కాగా లబ్దిదారుల ఎంపిక ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరైనా ఇల్లు ఇప్పిస్తామని చెప్పి పైరవీలు చేయడం, డబ్బులు వసూలు చేయడం వంటి కార్యక్రమాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లోనుకావద్దని, ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని సూచించారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా అక్కం





*దమ్మపేట, ఏజెన్సీ, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*

దమ్మపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా ఖివార్త ఖివిలేఖరి అక్కం సత్యనారాయణ (సత్తిబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం అక్కం సత్యనారాయణ అపార్ట్మెంట్లో దమ్మపేట ప్రెస్ క్లబ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పాత కమిటీ సమయం ముగియడంతో ఆ కమిటీని రద్దుచేసి కొత్త కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ముందుగా సమన్వయ కమిటీ నీ ఎన్నుకున్నారు. సమన్వయ కమిటీలో సీనియర్ పాత్రికేయులు అడపా లచ్చయ్య దొర, రావు శ్రీధర్, పిట్టల రాంబాబు ఎన్నికయ్యారు. అనంతరం సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో దమ్మపేట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు ఎంపిక నిర్వహించారు. దమ్మపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అక్కం సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి,ఉపాధ్యక్షుడు కౌవులూరి వినోద్, ప్రధాన కార్యదర్శి తోట మల్లేశ్వరరావు, కోశాధికారి రొయ్యల బాబురావు, సహాయ కార్యదర్శి, గట్ల శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శిగా పానుగంటి లక్షణ కుమార్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఎన్నికైన అక్కం సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి ప్రెస్ క్లబ్ నిబంధనలకు అనుగుణంగా పని చేస్తానని, తనకు అవకాశం కల్పించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాసియాకు ద్వితీయ బహుమతి



*దమ్మపేట రూరల్ , డిసెంబర్ 19 ప్రభాతవార్త :*

అశ్వారావుపేట వికేడీవీఎస్ రాజు జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణిత టాలెంట్ పరీక్షలో దమ్మపేట జెడ్పిహెచెస్ పాఠశాలకు చెందిన షేక్ నాసియా ద్వితీయ స్థానం లో నిలిచింది .అశ్వారావుపేట జెడ్పిహెచెస్ లో నిర్వహించిన రెండు మండలాల ( అశ్వారావుపేట , దమ్మపేట )స్థాయిలో నాసియాకు ద్వితీయ బహుమతి సాధించింది . నాసియాకు దమ్మపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , గ్రామస్తులు అభినందించారు . ఈ కార్యక్రమంలో వికెడివిఎస్ రాజు కళాశాల ప్రిన్సిపాల్ వెలుగోటి శేషుబాబు ,ఆంజనేయులు , పూర్ణ , మేడిది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## మాలమహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*




జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలంలోని మాలమహానాడు నాయకులను బుధవారం అర్ధరాత్రి స్థానిక పోలీస్‌లు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ క్రమంలో మాలమహానాడు నియోజకవర్గ కన్వీనర్ జక్కుల రాంబాబు, మాజీ సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి, ధర్మరాజు, తూంపాటి రమేష్‌లను అరెస్టు చేశారు. కాగా ఈ అరెస్టులను మాలమహానాడు మండల నాయకులు తీవ్రంగా ఖండించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*తల్లాడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం 132 కెవి సబ్‌స్టేషన్ నందు మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం ఉదయం గం.9.00ల నుండి మధ్యాహ్నాం గం. 3.00ల వరకు తల్లాడ, ఏన్కూరు, కల్లూరు మండలాల వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం కలుగుతుందని తల్లాడ విద్యుత్ ఏఈఈ రాయల ప్రసాద్ తెలిపారు. కావున వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏపిఎం, సీసీలపై కేసు నమోదు

*తల్లాడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొడవటిమెట్టకు చెందిన వరపర్ల దుర్గ ఫిర్యాదు మేరకు తల్లాడ ఎస్సై కొండలరావు ఏపిఎం, ఇద్దరు సీసీలపై కేసు నమోదు చేశారు. ఇటీవల సమాఖ్య కార్యాలయంలో సమావేశం జరుగుతుండగా తన సెల్‌ఫోన్ లాక్కోవడంతో పాటు తనపై అసభ్యకరంగా వ్యవహరించారని ఫిర్యాదు చేయగా ఎస్సై కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోర్జరీ కేసులో సొసైటీ చైర్మన్‌పై కేసు నమోదు



*తల్లాడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

అమెరికాలో ఉన్న తన పిన్నికు చెందిన ఎల్ఐసి చెక్కును బ్యాంక్‌లో ఖాతా ఓపెన్ చేసి వడ్డీతో సహా డబ్బులను డ్రా చేసుకోవడంతో పాటు అకౌంట్‌ను క్లోజ్ చేసిన సంఘటనపై తల్లాడ ఎస్సై చైర్మన్ ప్రదీప్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. ప్రదీప్‌రెడ్డి పిన్ని పద్మావతి ఇండియాలో ఉన్నప్పుడు ఎల్ఐసి ప్రీమియం చెల్లించగా ఆమె అమెరికా వెళ్ళిన తరువాత కాలవ్యవధి పూర్తి కావడంతో ఆమె సమీప బంధువు అయిన సొసైటీ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి మధిర ఎల్ఐసి కార్యాలయం నుండి చెక్కు తీసుకువచ్చి తల్లాడ డిసిసి బ్యాంక్‌లో ఖాతా ప్రారంభించి డబ్బులు డ్రా చేశారు. పద్మావతి అమెరికా నుండి ఇండియాకు రాగానే ఎల్ఐసి చెక్కు కోసం మధిర ఎల్ఐసి కార్యాలయానికి వెళ్ళగా మీ చెక్కు తీసుకుని వెళ్ళారని చెప్పగా ఆమె అవాక్కై నేను అమెరికా నుండి రెండు రోజుల క్రితమే ఇండియాకు వచ్చి మీ కార్యాలయానికి వచ్చానని చెప్పగా ఎల్ఐసి అధికారులు ఆమె చెక్కు తల్లాడ డిసిసి బ్యాంక్‌లో డ్రా అయిందని చెప్పగా ఆమె బ్యాంక్‌కు వచ్చి సిబ్బందిని ప్రశ్నించగా ఆ చెక్కుకు సంబంధించి ఖాతాను ఐలూరి ప్రదీప్‌రెడ్డి ప్రారంభించి నగదు డ్రా చేయడంతో పాటు అకౌంట్ కూడా క్లోజ్ చేశారని చెప్పడంతో ఆమె గత్యంతరం లేని పరిస్థితుల్లో పెద్ద మనుషుల ద్వారా చర్చలు జరపగా ఫలితం లేకుండా పోయింది. దీంతో పద్మావతి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బ్యాంక్ సిబ్బంది కూడా ఈ విషయంలో కీలకంగా మారడంతో లబోదిబోమంటున్నారు. దీంతో బ్యాంక్ సిబ్బందిపై కూడా ఉచ్చుబిగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయండి

*తల్లాడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ఈ నెల 22వ తేది హైదరాబాద్ నందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో దొడ్డి కొమరయ్య హాల్లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కె. లాల్ మియా కోరారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన తల్లాడలో సంబంధిత మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నారపోగు రమేష్, ఎక్కిరాల అప్పారావు, ఈలపోలు కృష్ణ, రామారావు, శ్రీను, పుల్లారావు, మురళీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతోనే అభివృద్ధి పనులకు నిధులు



*కారేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త*

వైరా శాసనసభ్యులు ప్రత్యేక చొరవతోని సింగరేణి మండలానికి సీసీ రోడ్ల నిర్మాణంపై భారీ ఎత్తున నిధులు మంజూరు చేయటం ప్రజాపాలన దక్షతకు నిదర్శనమని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి ప్రతాప్ (టోనీ)అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మేదరి టోనీ మాట్లాడుతూ..కారేపల్లి మండలంపై ఎమ్మెల్యేకు ఉన్న అమితాసక్తి వల్లే ఇంత భారీ స్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అన్నారు.ఈ నిధులతో దాదాపుగా కారేపల్లిలో సిసి రోడ్లు పూర్తవుతాయని, ఇతరత్రా మిగిలిన రోడ్లపై దశలవారీగా పూర్తి చేయడానికి ఎమ్మెల్యే సుముఖంగా ఉన్నారని అన్నారు.ఎమ్మెల్యే పదవిని చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజలతో మమేకమై,ప్రజల అవసరాలను తీరుస్తూ నిత్యం ప్రజా క్షేత్రంలో పర్యటిస్తున్నారని అన్నారు.అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎమ్మెల్యే గ్రామాలను అభివృద్ధి పదంలో నిలుపుటకు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి,పనిచేసే దక్షిత కలిగిన ఎమ్మెల్యేకి ప్రతి ఒక్కరు సహకారాన్ని అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్,టౌన్ ప్రెసిడెంట్ పోలగాని శ్రీను,కాంగ్రెస్ నాయకులు యాకుబ్ అలీ, మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్,జిల్లా మైనారిటీ జనరల్ సెక్రెటరీ మజీద్ పాషా,షాది ఖానా చైర్మన్ షేక్ షఫీ,నాయకులు షేక్ షంషుద్దీన్,ఖదీర్,జావిద్,అబ్దుల్ వహీద్,ఆజాం, ఆధర్ల రాములు,సంగు నాగయ్య,సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై కేసు నమోదు హేయమైన చర్య

### - ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కక్ష సాధింపు చర్యలు

### - మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



గత ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెర లేపారని ఇందులో భాగంగానే బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పై అక్రమ కేసులకు తెర లేపారని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారంతో అయన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని విజ్ఞులైన తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోబోరని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వెంటనే ఆయనతో పాటు బిఆర్ఎస్ నేతలపై పెట్టిన తప్పుడు కేసులు విరమించుకుని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పార్టీ నేతలు కార్యకర్తలు విశ్రమించబోరనీ స్పష్టం చేశారు... ప్రజాస్వామ్య వాదులు ఇటువంటి అప్రజాస్వామిక విధానాలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు..




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## న్యూలిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీని సందర్శించిన ఎన్‌సిసి సిఈవో



*వైరా, డిసెంబర్19,ప్రభాతవార్త:*

ఎన్‌సిసి హెడ్ క్వార్టర్ న్యూఢిల్లీ వారు వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజికు 11(టి)వ బెటాలియన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో



ఎన్‌సిసి బి సర్టిఫికెట్‌కి అనుమతిని పొందడం అభినందనీయమని, దాని సందర్భంగా ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్‌కె.భద్ర, సిబ్బంది కళాశాలను సందర్శించి ఎన్‌సిసి క్యాండెంట్స్‌తో మాట్లాడుతూ విద్యార్ధులు ఎన్‌సిసి శిక్షణ తీసుకోవడం మూలంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి, దేశరక్షణ, జాతీయతా భావం, సామాజిక సేవ వంటి మంచి లక్షణాలు అలవడతాయని అన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో 5% ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని, ఎన్‌సిసి బి సర్టిఫికెట్ సాధించడం వలన ఎన్‌టిఏ వారు నిర్వహించే జేఈఈ మెయిన్స్, ఎన్ఈఈటి వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో, రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఈఏపిసిఈటి వంటి వివిధ రకాలైన పోటీ పరీక్షల్లో ప్రత్యేకమైన రిజర్వేషన్ పొంది మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుబేదార్ , మేజర్ బాల బహుదూర్‌పున్, సుబేదార్ రాజారామ్ పాటిల్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఎన్‌సిసి ట్రైనర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారామ కాలువ నిర్మాణంకు భూసేకరణ నిమిత్తం గ్రామసభలు

*పెనుబల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



మండల పరిధిలోని సంబంధిత గ్రామాల్లో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ కాలువ నిర్మాణానికై సంబంధించి భూసేకరణకు గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఆర్డిఓ రాజేంద్రగౌడ్, తహశీల్దార్ గంటా ప్రతాప్, ఆర్ఐ భాస్కర్, ఐబిడిఈ, సర్వేయర్ ఈశ్వరి, గ్రామ ప్రత్యేక అధికారులు గ్రామసభలకు హాజరై సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ క్రింద భూసేకరణ వివరాలను తెలిపారు. సీతారామ ఎత్తిపోతల ప్రధాన కాలువల నిర్మాణానికి ప్యాకేజ్-1, ప్యాకేజ్-2 క్రింద భూసేకరణ చట్టం 2013, పీసా చట్టం 1956 ప్రకారం భూమిని సేకరించుటకు పెనుబల్లి గ్రామంలో య. 1.30 కుంటలు, గౌరారం గ్రామంలో య. 161.12 కుంటలు, లింగగూడెంలో య. 107.08 కుంటలు భూమి సేకరణకు మూడు గ్రామాలలో పీసా కమిటి సభలు నిర్వహించి సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద సేకరించి భూముల వివరాలు సర్వే నెంబర్ల వారీగా ఆయా గ్రామాల ప్రజలకు అధికారులు వివరించాలని మండల తహశీల్దార్ గంటా ప్రతాప్ తెలిపారు.

## చెడు వ్యసనాలతో జీవితం దుర్భరం ..



. సత్తుపల్లి డిసెంబర్ 19 ప్రభాత వార్త .

.. ..... చెడు వ్యసనాలు సరదాగా ప్రారంభమై ఆ తర్వాత పక్కదారి పట్టిస్తాయని మహిళ శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సోనీ అన్నారు. గురువారం సత్తుపల్లి విశ్వశాంతి స్కూలు, టాలెంట్ స్కూల్, మెరాకిల్ మైండ్స్ పాఠశాలలో "చిన్నారులతో ముచ్చట్లు" నిర్వహించారు. చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక అత్యాచారాలపై అవగాహన కల్పించారు. ప్రముఖంగా ఆడపిల్లల్లో శరీర మార్పులతో పాటు మానసిక ఎదుగుదల పెంపొందించేలా మంచి స్పర్శచెడు స్పర్శ అంశంపై తాము ఎలా వ్యవహరించాలి?. ఎదుటివారి దుర్బుద్ధిని గ్రహించే విషయంపై తర్ఫీదు ఇచ్చారు. మారకద్రవ్యాల వినియోగం వలన అనర్థాలను వివరించారు. ఇంటర్నెట్లో అశ్లీల దృశ్యాలపై పిల్లలు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. మితిమీరిన సెల్ ఫోన్ వినియోగం వలన కలుగుతున్న అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి అనిత, ఆయా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటలు పోటీలు

సత్తుపల్లి డిసెంబర్ 19 ప్రభాత్ వార్త

కొత్తగూడెం ఏరియాలో సింగరేణి దినోత్సవ వేడుకలు2024



సందర్భంగా సత్తుపల్లి లోని లేడీస్ క్లబ్ మహిళలకు మరియు ఉద్యోగస్తుల గృహిణులకు గురువారం సత్తుపల్లి గెస్ట్ హౌస్ నందు ఆటల పోటీలునిర్వహించారు. సత్తుపల్లిలోని సత్తుపల్లి గెస్ట్ హౌస నందులేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు ఈనెల 23. సోమవారం ప్రగతి వనం నందు జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని మరియు ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉష ప్రహ్లాద్, చాముండేశ్వరి నరసింహారావు, విజయ సోమశేఖర్, భాగ్యలక్ష్మి మరియు సీనియర్ పిఒ, జె.వి.ఆర్ ఓ.సి కే దేవదాస్ కాలనీ ఉద్యోగస్తుల గృహిణులు పాల్గొన్నారు.

## 22న,మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర మహాసభ

సత్తుపల్లి డిసెంబరు 19 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వంట చేసి పెడుతున్న కార్మికుల నెలలు తరబడి రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని తదితర సమస్యలపై రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఈ నెల 22వ తేదీన రాష్ట్ర మహాసభ నిర్వహించినట్లు ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ తెలిపారు. గురువారం మధ్యాహ్న భోజన కార్మికుల వాల్పోస్టర్లను రామకృష్ణ విడుదల చేయడం జరిగింది. 2001లో మధ్యాహ్నం భోజనం పథకం స్కీమును ప్రవేశపెట్టినారు. 2003లో నుండి దేశవ్యాప్తంగా ఒకటి నుంచి ఐదు తరగతులు విద్యార్థిని విద్యార్థులకు కార్మికులు వారి సొంత డబ్బులతో వంట సామాగ్రి వంటగ్యాస్ వంట సరుకులు కొనుగోలు చేసి బిల్లులు పెడితే నెలల తరబడి పెండింగ్లో ఉన్న అవి వచ్చినప్పుడే తీసుకొని వంటలు చేస్తున్నారు.వంట కార్మికులకు బిల్లులు సక్రమంగా రాక అప్పు చేస్తూ వస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వంటకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్లాప్ రేట్లు పెంచాలని అలాగే వంట కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వమే కోడిగుడ్లు సప్లై చేయాలని వంట పాత్రలు కొనియాలని ఇవ్వాలని కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఇప్పటివరకు పెండింగ్ బిల్లు మొత్తం ఏకకాలంలో చెల్లించాలని కోరారు. .ఈ కార్యక్రమంలో తెలగారపు రామారావు మహాదేవ లక్ష్మి షేక్ రహీం ఉన్నిసా జక్కంపూడి వెంకటలక్ష్మి శ్రీలక్ష్మి కృష్ణవేణి భారతి శివకుమారి చంటమ్మ రాజ్యలక్ష్మి వెంకమ్మ పాల్గొన్నారు

## యాసంగి పంటలకు సాగర్ నీరు



కల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలో యాసంగి పంటలకు వారబంధీ పద్ధతిలో సాగునీరు విడుదల చేయనున్నారు. ఈ మేరకు సాగర్ కాలువ ఆయకట్టు పరిధిలో ఆరుతడి పంటలు వేసుకోవాలని జల వనరుల శాఖ అధికారులు గురువారం రైతులను కోరారు. 2024 డిసెంబర్ నుండి 2025 ఏప్రిల్ 25 వరకు సాగర్ నీరు విడుదల చేసేందుకు జల వనరుల శాఖ షెడ్యూల్ ప్రకటించింది. 150 రోజుల కాలంలో 117 రోజులు సాగునీరు సరఫరా చేయనున్నారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు రైతులను కోరారు.

## కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన తెలిపిన ఎమ్మెల్యే



సత్తుపల్లి డిసెంబర్ 19 ప్రభాత వా ర్త

భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అణుషిత వ్యాఖ్యల పట్ల రాష్ట్రరవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లతో గురువారం రాష్ట్ర అసెంబ్లీ ముందు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొనినిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ అనుచితంగా మాట్లాడిన మంత్రి అమీషా క్షమాపణ చెప్పాలని పదవి నుంచి తొలగించాలని తదితర డిమాండ్లతో అసెంబ్లీ ప్రాంగణంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బైఠాయించి నినాదాలు చేశారు.

## కిష్టారం ఓసి లో రైతుల ఆందోళన

### ఎకరంకు రూ 35 లక్షలు ఇవ్వాలని డిమాండ్



సత్తుపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం సింగరేణి ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా రైతుల నుంచి సేకరించనున్న భూములకు ఎకరాకు 35 లక్షలు నష్టపరిహారం చెల్లించాలంటూ గురువారం రైతులు ఆందోళన కు దిగారు. ఓపెన్ కాస్ట్ లో బాంబ్ బ్లాస్టింగ్ల ను అడ్డుకొని తమ భూముల్లో నిరసన వ్యక్తం చేశారు. బాధితుల సమాచారం మేరకు హుటాహుటిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే మట్టా రాగమయి జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ , కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేందర్ గౌడ్లతో .. రైతుల పక్షాన అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎం వి నరసింహారావు ప్రాజెక్ట్ మేనేజర్ బుడగం రామకృష్ణ అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## అమిత్‌షా భారతజాతికి క్షమాపణ చెప్పాలి

కల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త



పార్లమెంట్ సమావేశాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా మాట్లాడిన భారత హోమ్ మినిస్టర్ అమిత్‌షా భారతజాతికి క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ భారతజాతి బిజేపిను క్షమించదన్నారు. భారత దేశ రాజ్యాంగ రూపశిల్పి భారతదేశంలో అన్ని జాతులకు, అన్ని కులాలకు, అన్నిమతాలకు సమాన హక్కులు కల్పించి ఈ దేశాన్ని లౌకిక భారతదేశంగా ఉండేందుకు అన్నిరకాలుగా పీడిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన అంబేద్కర్‌ను అమిత్‌షా విమర్శించడం హేయమైన చర్య అని, దీనిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకం పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం భూమి దానం

కల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగాల గ్రామంలో గోపిశెట్టి శేషమ్మ, భర్త : నరసింహారావులు విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం తమ పేరు మీద ఉన్న భూమి పద్దెనిమిది కుంటల భూమిని దానం చేశారు. ఈ సందర్భంగా గురువారం సంబంధిత పత్రాలను సమర్పించారు. భూమిని దానం చేయడం పట్ల లింగాల పుర ప్రముఖులు, పెద్దకోరుకొండి విద్యుత్ సబ్ స్టేషన్‌పరిధిలోని గ్రామాల ప్రజలు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భూమిని సమకూర్చుటకు విశేష కృషిచేసిన లింగాల పుర ప్రముఖులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో క్రిస్మస్ తాత సందడి

కల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని పెద్దకోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, చిన్న కోరుకొండి, తాళ్ళూరు వెంకటాపురం, కల్లూరు, పేరువంచ, కప్పలబంధం తదితర గ్రామాల్లోని పురవీధులలో రాబోయే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రిస్మస్ తాత వేషధారణలో బాల యేసు స్వరూపంతో క్రైస్తవుల గృహాలకు వెళ్ళి క్రీస్తు ప్రభువు జన్మించబోతున్నాడు అంటూ పాపుల రక్షణకు, ప్రజల రక్షణకు భూలోకంలోకి రాబోతున్నాడు, సిద్దంగా ఉండాలని ఇంటింటికి వెళ్ళి మిఠాయిలు పంచుతూ, క్రైస్తవుల, క్రీస్తు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, బైబిల్ వాక్యాలతో ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాడు క్రిస్మస్ తాత. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు, సంఘ పెద్దలు, యువతీ యువకులు పాల్గొంటున్నారు.

## కల్లూరు ఎస్సైగా హరిత బాధ్యతల స్వీకరణ

కల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త



కల్లూరు పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా హరిత బాధ్యతలు స్వీకరించారు. ఈ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా ఉన్న తోట నాగరాజు బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో హరిత వచ్చారు. ఎస్సై హరిత మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కృషిచే స్తానని, మండల ప్రజలు సహకరించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారం అందించాలని మండల ప్రజలను కోరారు.

## సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల్లో. రూరల్ విద్యార్థికి రెండు గోల్డ్ మెడల్స్.





ఖమ్మం రూరల్ ప్రభాతవార్త : ఖమ్మం పట్టణం సర్దార్ పటేల్ స్టేడియంలో. 17,18, తేదీల్లో జరిగిన. జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో. వరంగల్ క్రాస్ రోడ్ కేరళ హైస్కూల్లో చదువుతున్న.ఏదులాపురం గ్రామానికి చెందిన. వేమన మేఘ వర్షిత్. సింగిల్స్ ,డబుల్, మిక్స్ డబుల్స్ విభాగాల్లో.అద్భుత ప్రదర్శన కనబరిచాడు. డబుల్స్ విభాగంలో. అబ్బూరి వినయ్ తో కలిసి. విజేతగా నిలిచి. గోల్డ్ మెడల్ సాధించగా. మిక్స్ డబుల్ విభాగంలో హెచ్ హంసిని. తో కలిసి మరో గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే సింగిల్స్ విభాగంలో. మూడో స్థానంలో విజేతగా నిలిచి కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. దీంతో మెగా వర్షిత్ కు మూడు పథకాలు వరించాయి. జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి. తంబురి సునీల్ కుమార్ రెడ్డి. గారి చేతుల మీదుగా ఈ పథకాలను అందుకున్నాడు. ఈ పథకాలు సాధించిన పట్ల జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి. మేఘ వర్షిత్ ని అభినందించారు.

## అసెంబ్లీ ముట్టడికి తరలిన మాల మహానాడు నాయకులు

### వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలి

### మాల మహానాడు జిల్లా నాయకులు సప్పిడి ప్రభాకర్



ఖమ్మం రూరల్, ప్రభాత వార్త : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా, అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహార శైలికి వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామం నుంచి మాల మహానాడు జిల్లా నాయకులు సప్పిడి ప్రభాకర్ ఆధ్వర్యంలో మాల మహానాడు నాయకులు గురువారం బయలుదేరి వెళ్లారు. హైదారాబాద్ లోని అసెంబ్లీ ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన మాల మహానాడు నాయకులతో కలిసి అసెంబ్లీని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి మాలలంతా ఏకపక్షంగా ఓట్లు వేయడంతోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. మాదిగలంతా పార్లమెంటు ఎలక్షన్లో 85 ఓట్లను బిజెపికి ఓట్లు వేసి ఎనిమిది మంది ఎంపీలు గెలిపించారని అన్నారు. అవన్నీ మర్చిపోయి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు వన్ సైడ్ గా సపోర్ట్ చేస్తున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కాంగ్రెస్ పార్టీ విధానం మార్చుకోకపోతే భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించక తప్పదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉంటే ఎమ్మార్పీఎస్ నాయకులు మాలలు లేరని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

30 సంవత్సరాలుగా మాల రోడ్డు ఎక్కలేదని ఈరోజు తప్పని పరిస్థితిలో రోడ్డుమీదికి రావాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కందుల పార్థసారథి, రెంటాల ఉపేందర్, కొమరబత్తిన ఉపేందర్, తూమాటి గురుమూర్తి, గుర్రలపాడు గ్రామం నుంచి ఉండేటి కృష్ణ, కొప్పుల కిరణ్ కుమార్, జయరాం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చలిని నిర్లక్ష్యం చెయెద్దు..జాగ్రత్తలు తీసుకోవాలి

### -పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్



నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త: చలిని ఏమాత్రం ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దని, అవసరమైె తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్‌వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి పిహెచ్‌సి నందు స్థానిక విలేకరులతో డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ చలిగాలిలోను, మంచు పట్టిన సమయంలో వృద్ధులు, పిల్లలు, ఆస్తమా రోగులు బయట తిరగటం మంచిది కాదని ఆయన చెప్పారు. చలిగాలి వలన జలుబు, జ్వరం, ఫ్లూ, శ్వాసకోశ సంభందిత వ్యాధులు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈకాలంలో ఏసిలు, ఫ్యాన్‌లు, కూలర్‌లు వాడకం తగ్గించాలన్నారు. చర్మం పట్ల అశ్రద్ధ చూపకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధులు సోకితే ఆరోగ్యం పాడవుతుందన్నారు. ఏమానా అనారోగ్యం కలిగితే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళి వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. చలికాలం ప్రజలు తీసుకోవాల్సి న జాగ్రత్తలను ఆయన వివరించి చెప్పారు.

## ఆర్యవైశ్య సంఘం నేతలు పరామర్శ, సంతాపం



నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త: ఇటీవల నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు, పట్టణ వర్తక సంఘం నాయకుడు మాటూరి సుబ్రమణ్యం మాతృవియోగంకు గురైనారు. మాటూరి సుబ్రమణ్యం తల్లిగారైన మాటూరి సుగణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతిని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని వారి స్వగృహం నందు మృతురాలు మాటూరి సుగుణ చిత్రపటంకు నేలకొండపల్లి మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ ఆఫీసర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాతృవియోగంకు గురైన మాటూరి సుబ్రమణ్యంను, ఆయన తండ్రిగారైన మాటూరి శేషగిరిరావు, ఇతర కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త రమేష్, స్థానిక వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు కొప్పు కృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం పట్టణ కోశాధికారి తెల్లాకుల అశోక్, వాసవి కపుల్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటి సభ్యుడుగా రెండవసారి 'గుడవర్తి' ఎన్నిక



నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త: సిపిఎం జిల్లా కమిటి సభ్యుడుగా అనాసాగరం గ్రామంకు చెందిన గుడవర్తి నాగేశ్వరరావు తిరిగి రెండవసారి జిల్లా కమిటి సభ్యుడుగా ఎన్నికైనారు. గత రెండు రోజులుగా సత్తుపల్లి పట్టణంలో జరిగిన సిపిఎం 22వ జిల్లా మహాసభలు గురువారం ముగిసాయి. ఈ మహాసభల సందర్భంగా సిపిఎం జిల్లా కమిటిని 42 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటిలో సభ్యుడుగా గుడవర్తి నాగేశ్వరరావుకు స్థానం లభించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతల పట్ల అంకిత భావంతో, పట్టుదలగా పని చేస్తూ మండలంతో పాటు జిల్లాలో సిపిఎం పార్టీని మరింతగా పటిష్టం చేయడంలో తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన చెప్పారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యుడుగా గుడవర్తి నాగేశ్వరరావు రెండవ పర్యాయం కూడా ఎన్నిక కావడం పట్ల సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బోరుబావికి ఏర్పాటు విద్యుత్ మోటార్, నీటి పైపులు తొలగింపు 'వార్త'కు స్పందన





నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త: నేలకొండపల్లి గ్రామం నందు ప్రజల అవసరాల కోసం గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన బోరుబావికి కొందరు అక్రమంగా బిగించిన విద్యుత్ మోటార్‌ను, నీటి పైపులను గురువారం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది తొగించారు. ఈ నెల 18వ తేదీన 'అక్రమంగా నీటి చౌర్యం-పట్టించుకోని అధికారులు' అనే శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. దీంతో స్పందించిన స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు తమ సిబ్బందితో వెళ్ళి బోరుబావికి అక్రమంగా బిగించిన విద్యుత్ మోటార్‌ను, నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన పైపులను తొలగించి వేసారు. బోరుబావిని తాత్కాలికంగా మూసి వేసారు. అక్రమ నీటి చౌర్యాన్ని అరికట్టిన నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావును, సిబ్బందిని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రసిడెంట్‌గా 'రేగూరి' నియామకం



నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్‌ప్రసిడెంట్‌గా నేలకొండపల్లి గ్రామంకు చెందిన రేగూరి హనుమంతరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎన్నికైనారు. తమిళనాడులోని మధురై తముకమ్ కన్వెన్షన్‌లో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ నందు 2025 సంవత్సరంకు గాను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడుగా ఎన్నికైన ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా రేగూరి హనుమంతరావును నియామకం చేసారు. 2024లో వాసవి క్లబ్స్ కు రేగూరి హనుమంతరావు చేసిన పలు సేవా కార్యక్రమాలకు గాను నియామకమైనారు. నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా, పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడుగా, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్‌లో ప్రముఖుడుగా రేగూరి హనుమంతరావు పలు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వాసవి క్లబ్స్ ద్వారా రేగూరి హనుమంతరావు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్‌ప్రసిడెంట్ రేగూరి హనుమంతరావు నియమకం కావడం పట్ల వాసవి క్లబ్స్ ఆఫీసర్స్, లీడర్‌లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు కొత్త రమేష్, యర్రా నాగేశ్వరరావు, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, అప్పన ధనుంజయరావు, తెల్లాకుల అశోక్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

హుజూర్‌నగర్, ప్రభాత వార్త: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి మాల మహానాడు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం హుజురాబాద్ మాల మహానాడు నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, మాల ఉద్యోగుల సంఘం నాయకులు పాక సతీష్, పసుల స్వామి, కోడిగుటి ప్రవీణ్, కోడం నరసింగం, నీరటి రవి లు ఉన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు డిపిఆర్ తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సౌండ్, లైటింగ్, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ**

**ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లకు ధీటుగా భక్త రామదాసు కళా క్షేత్రాన్ని తీర్చిదిద్దాలి**

**భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరణ చేసేందుకు డిపిఆర్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళా క్షేత్రంలో చేపట్టిన ప్రూఫ్ లీకేజీ, మరమ్మత్తు పనులు, ఎంట్రీ కలర్ వాష్ పనులను



పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ కు ధీటుగా తయారు చేయాలన్నారు. భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగుపర్చడం, డయాస్ ఏర్పాటు, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు వంటి వివిధ అంశాలకు



సంబంధించి హైదరాబాద్ నుంచి ఆర్కిటెక్చర్ ను పిలిపించి డిజైన్ మోడల్ రూపొందించి డిపిఆర్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, డిప్యూటీ ఇంజనీర్ మహేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పరిహార అడవుల పెంపకంపై అధికారులు దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పరిహార అటవీ పెంపకంపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష**

ఖమ్మం, డిసెంబర్ 19, ప్రభాత వార్త:



పరిహార అటవీ పెంపకంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అటవీ, రెవెన్యూ అధికారులతో పరిహార అటవీ పెంపకం, అడవుల సంరక్షణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీయేతర అవసరాల కోసం మళ్లించిన అటవీ భూమికి పరిహారంగా అడవుల పెంపకం చేయాలన్నారు. జిల్లాలో సుమారు 1500 హెక్టార్ల అటవీ భూమి డైవర్షన్ కు గురయ్యిందని ఆయన తెలిపారు. అటవీ భూమిని అసైన్డ్ పట్టాల పంపిణీ చేసిన వివరాలు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సరిచూసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు అటవీ భూములు పోనూ, గుట్టలుగా అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలన్నారు. అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అడవుల సంరక్షణ కు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోడు భూములలో పంట కోతల తర్వాత వరి కొయ్యలు, పంట అవశేషాలు తగులబెట్టడం వల్ల అడవులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు కలెక్టర్ అన్నారు. మండల స్థాయిలో ఎంపిడివో, తహసీల్దార్, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు, అటవీ అధికారులు సమావేశమై పంట కోతల తర్వాత తగులబెట్టకుండా వుండేలా పోడు రైతులకు అవగాహన కల్పించే కార్యాచరణ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో క్షేత్ర సందర్శన చేసి, పోడు రైతులకు పంట అవశేషాలు, వరి కొయ్యలు తగులబెట్టడం తో నష్టాలపై చైతన్య పరచి, అలా చేస్తే చట్ట ప్రకారం తీసుకొనే చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, ఎఫ్ఆర్వో లు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు ఉన్నా ఖమ్మం జిల్లాలో

# అభివృద్ధి శూన్యం

**పంచాయతీ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ ను ఓడించండి**

**ప్రజాశాంతి పార్టీ తో గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు**

**వంద రోజుల్లో గ్రామ అభివృద్ధి**

**ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్త క్యాంపియన్లు**

**విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్**

ఖమ్మం డిసెంబర్ 19, ప్రభాతవార్త

త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓడించాలని, ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు కేటాయిస్తూ వంద రోజుల్లో ఆ గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ,



ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దేశ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన అభివృద్ధికి దూరంగా కొనసాగుతు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అవినీతి పాలన చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి సాగనంపారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా భద్రాచలం నుంచి ఖమ్మం దాకా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు కనిపించలేదని, దోచుకోవటం దాచుకోవటమే వారికి పనిగా మారిందని దుయ్యబట్టారు. ప్రజలపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిగులు బడ్జెట్ గా ఉన్నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచే గ్రామ సర్పంచ్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం క్యాంప్యాన్లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

విదేశాల నుంచి డబ్బును సేకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, తాగునీరు విద్యా ,వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ప్రజాశాంతి పార్టీని ఆదరించి పెద్ద ఎత్తున చేరికలు చేపట్టాలని డాక్టర్ కె ఏ పాల్ పిలుపునిచ్చారు.

# ఉన్నత వ్యక్తిత్వం అలవర్చుకోవాలి

**ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి**

**మాజీ జాయింట్ డైరెక్టర్ జె డి లక్ష్మీనారాయణ**

ఖమ్మం విద్యా విభాగం, డిసెంబర్ 19, ప్రభాత వార్త:

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అందులో భాగంగా వ్యక్తిత్వంలోనూ నడవడిక లోను






ఉన్నతంగా ఎదిగినప్పుడే మంచి గుర్తింపు ఉంటుందని మాజీ సిబిఐ డిప్యూటీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. పుట్ట కోట రోడ్ లోని శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ లో గురువారం విద్యార్థులతో జె.డి. లక్ష్మీనారాయణ మాట్లాడారు. పిల్లలతో వివిధ అంశాల గురించి ముచ్చటించి వాళ్ళకి తగిన సూచనలు ఇస్తూ భవిష్యత్తులో ఎలా ఎదగాలి, ఏ విధంగా మనం సమాజానికి ఉపయోగపడాలి. వివేకానంద, అబ్దుల్ కలాం జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి అనే అంశంపై వివరించారు. సి.వి. రామన్, న్యూటన్ వలె ఆలోచించాలని , భవిష్యత్తులో శాస్త్రవేత్తలు గా తయారుకవలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య , పాఠశాలల డీ.జీ.ఎం చైతన్ మదూర్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

## మోకాళ్లపై నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కే ఏ పాల్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.మద్దతు ప్రకటించిన రమేష్ రాథోడ్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష విద్యలు నిర్వహిస్తున్న సమ్మెకు విచ్చేసి ఈ ఈ సందర్భంగా ప్రసంగించారు. తమ్ముడు రేవంత్ ఈ చిరుద్యోగులు పడుతున్న బాధలు నీకు కనబడట్లేదా వెంటనే వీరిని రెగ్యులర్ చేయాలని నీకు ఈరోజు నుంచి సరిగ్గా 30 రోజుల పాటు సమయం ఇస్తున్నానని జనవరి 2వ తేదీ నాటికి వీరిని రెగ్యులర్ చేసి ముఖ్యమంత్రి పదవిలో ఉంటావో లేక తప్పించి వేరే వారిని పెట్టమంటావో నువ్వే డిసైడ్ చేసుకోవాలని ఒకవేళ 30 రోజులలో రెగ్యులర్ చేయకపోతే జమిలి ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే వీరిని రెగ్యులర్ చేస్తామని తెలియజేశారు.అనంతరం గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని, కనీస ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీస్ రెగ్యులర్ చేయాలనీ కోరారు, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలనీ కోరారు, ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిటిపి సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది, జిల్లా అధ్యక్షులు లాల్ సింగ్ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రాష్ట్ర బాధ్యులు దస్తగిరి మరియు జిటిపి ఉపాధ్యాయులు పాల్గొన్నారు టి జీ టి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర నాయకులుబానోత్ రాములునాయక్ ,బాలకృష్ణ సపవట్, రత్నాకర్, మోతిలాల్ పాల్గొన్నారు.కార్యక్రమం లో అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, చందు, మహిళా అధ్యక్షురాలు తులసి,నాయకులు పార్వతి, సిద్ధయ్య, సురేష్, అర్జున్. దేవి మాలోత్ తదితరులు పాల్గొన్నారు

## నేడు రేపు ఇల్లందులో సిపిఎం జిల్లా మహాసభలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



నేడు రేపు ఇల్లందు పట్టణంలో సిపిఎం జిల్లా మూడవ మహాసభలు జరుగనున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య వెల్లడించారు. స్థానిక మంచికంటి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు ఇల్లందు పట్టణంలో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని, గ్రామ శాఖ మొదలుకొని అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయని తెలియజేశారు. అందులో భాగంగా ఇల్లందు పట్టణంలో రెండు రోజులపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మరియు రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని తెలియజేశారు. మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై సిపిఎం నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలు సమీక్షించుకొని భవిష్యత్తులో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన పోరాటాల రూపకల్పన చేయడానికి మహాసభలు వేదిక కానున్నాయని ఆయన తెలియజేశారు. ప్రత్యేకించి జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ద్వారా మన జిల్లాలో ఉన్న పంటలకు నీరు అందించే విధంగా జిల్లా మంత్రులు ఆలోచించడం లేదని జిల్లాకు అన్యాయం జరుగుతుందని దీనిని మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక జిల్లాగా కూడా ఉందని అందుకని జిల్లాలో ఉన్న సింగరేణి కేటీపీఎస్ బి టి పి ఎస్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో రోజురోజుకు ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతుందని పాలకుల విధానాలే దీనికి కారణమని ఆయన విమర్శించారు. జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలు ఉన్నాయని మైలారంలో రాగిగనులు ఫ్యాక్టరీ ఫుడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు,నూతన బొగ్గు బావులు ఏర్పాటు చేస్తే జిల్లాల యువతకు ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉందని వీటి కోసం భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు లిక్కి బాలరాజు కే బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ భూక్య రమేష్ లు పాల్గొన్నారు

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం

*కారేపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా అంబేద్కర్ సేన కన్వీనర్ పప్పుల నిర్మల ఆగ్రహం వ్యక్తం చేశారు కారేపల్లిలోని సీతారామ హోటల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తి బాటలో నడిచే కోట్లాదిమందిని అమిత్ షా వ్యాఖ్యలతో బాధపెట్టారన్నారు ఈ వ్యాఖ్యలతో దళిత వ్యతిరేకి అయిన భాజపా ముసుగు వీడి పోయిందన్నారు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించే వ్యక్తి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ పై ఇలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు ప్రజాస్వామ్య ఆలయంలోనే అంబేద్కర్ అవమానకర వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు వెంటనే అమిత్ షా భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మధ్యాహ్న భోజనం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన




*కారేపల్లి: డిసెంబర్ 19 ప్రభాతవార్త*

సింగరేణి మండలం గేట్ కారేపల్లి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను మండల ప్రత్యేక అధికారి కే నవీన్ బాబు ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ లు గురువారం . పరిశీలించారు. పాఠశాలలో వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంట వారికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు వంట వండేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలను. తెలిపారు అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి, నిర్దేశిత గడువులోపు సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు,. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అనూష మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి మైనారిటీల పాలాభిషేకం

*కారేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త*

ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ చిత్రపటానికి స్థానిక మైనార్టీ నాయకులు,మైనార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలాభిషేకం అనంతరం సీనియర్ నాయకులు ఎండి యాకూబ్ అలీ మాట్లాడుతూ.. మైనారిటీ నివాస ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా సీసీ రోడ్ల నిర్మాణానికి భారీ ఎత్తున 40 లక్షల రూ.నిధులు సమకూర్చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత పాలనలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోక పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని అన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన సంవత్సరకాలంలోనే అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని అన్నారు.పార్టీ ఏదైనా,కార్యకర్త ఎవరైనా,గ్రామాల అభివృద్ధి ధ్యేయగా తర తమ భేదం లేకుండా పనులు చేపడుతున్న ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా మైనారిటీలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ జనరల్ సెక్రెటరీ మజీద్ పాషా,షాది ఖానా చైర్మన్ షేక్ షఫీ,నాయకులు షేక్ షంషుద్దీన్,ఖదీర్, జావిద్,అబ్దుల్ వహీద్,ఆజాం,సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం....

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు హేమంతరావు



*కారేపల్లి డిసెంబర్19 ప్రభాతవార్త:*

దేశంలో కమ్యూనిస్టుల పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతున్నాయని కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. గురువారం కారేపల్లి మండల పరిధిలోని క్రాస్ రోడ్ లో సిపిఐ పార్టీ ఆవిర్భవించి 99 సంవత్సరాలు ఈనెల 26 వరకు పూర్తిచేసుకుని 100 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న వేళ కారేపల్లి కామేపల్లి మండలాల సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పుచ్చకాయల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మిక కర్షక ఉద్యోగ సంఘాల సమస్యలన్నీ కమ్యూనిస్టుల పోరాటాలతోనే ప్రభుత్వాలు దిగివచ్చి పరిష్కరించా యన్నారు.దేశంలో నాటి నుండి నేటి వరకు నిర్మించిన ప్రాజెక్టులు భారీ పరిశ్రమలు కమ్యూనిస్టుల పోరాటాలతోనే సాధించామన్నారు.ఉపాధి హామీ చట్టంతోపాటు పోడు భూములకు పట్టాలిప్పించేంతవరకు సాధించింది కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముగాస్తున్న బిజెపి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు కొమ్ముగాస్తు మతవాదం తెరపైకి తీసుకొచ్చి ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనలో ఏ వర్గం సంతోషంగా లేదని ఇచ్చిన హామీలను నిలబెట్టడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. 26న ఖమ్మంలో ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు ఈనెల 26వ తేదీన ఖమ్మంలో సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ ఆవిర్భావ వేడుకలకు కార్యకర్తలు ప్రజా సంఘాలు భారీగా హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఏపూరి లతాదేవి,పుచ్చకాయల వెంకటేశ్వర్లు,తాతా వెంకటేశ్వర్లు,కామేపల్లి మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటకృష్ణ,ఉంగరాల సుధాకర్,బొమ్మల కృష్ణ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మానవాళి కోసం ప్రాణత్యాగం చేసిన ఏసుప్రభు

*కారేపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త*



సర్వ మానవాళి మనుగడ కోసం ప్రాణ త్యాగం చేసిన ఏసుప్రభు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఏజీ సీఎం చర్చి పాస్టర్ ఎం ఏలియా అన్నారు. సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామంలో గ్రామంలో క్రిస్మస్ ఆరాధన ఉత్సవాలు నిర్వహించారు ఈ క్రిస్మస్ ఆరాధనలో పాస్టర్ ఎం ఏలియా మాట్లాడుతూ జాతి మత కుల బేధము లేకుండా అన్ని వర్గాల వారు సామాన్య ప్రజలు మొదలుకొని రాజకీయ నాయకుల వరకు ప్రభువైన ఏసుక్రీస్తు సందేశాలను ఆచరిస్తున్నారన్నారు ఏసుప్రభు భూలోకంలో 2023 సంవత్సరాల క్రితం భూలోకములోనికి ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధునిగా భూలోకంలో అవతరించి సర్వ మానవాళి కొరకై తన ప్రాణమును పెట్టి రక్తమును కార్చి మూడవ దినమున తిరిగి లేచిన యేసయ్య ద్వారానే మోక్షము వెళ్తారని బైబిల్ చెబుతున్నది అన్నారు

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**- స్పష్టమైన లక్ష్యంతో చదువుతోపాటు క్రీడలకు సమప్రాధాన్యత ఇస్తున్నాం**

**- సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రెటరీ బి సక్రు నాయక్**





పాల్వంచ, డిసెంబర్ 19 - ప్రభాతవార్త: విద్యార్థులు ఒకరినొకరు గౌరవించుకుంటూ క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని చాటాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ,పాల్వంచ లో 10 వ రాష్ట్రస్థాయి క్రీడపోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్, జ్యోతిబాపూలే తదితర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం త్రివర్ణ





పతాకం, సంక్షేమ గురుకులాల పతాకం, ఒలంపిక్ పతాకాలను కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , గురుకులాల జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్, జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి లు వరుసగా ఆవిష్కరించారు. అనంతరం స్టేట్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచకగా క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపారు. స్పోర్ట్స్ మీట్ ఓవరాల్ ఇంచార్జ్ సట్ల శంకర్,, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ కె. వాసు ఆధ్వర్యంలో కొనసాగిన విద్యార్థుల మార్చిఫాస్ట్ విన్యాసాలు వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అంతర్జాతీయ, జాతీయస్థాయి లో ప్రతిభ చూపి తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడంలో సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శనీయమన్నారు. సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ అంతర్జాతీయ వేదికల మీద ప్రతిభ చూపడం వీరి కృషికి నిదర్శనం అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చురుకుదనం కలుగుతుందని ఈ సందర్భంగా ఉద్బోదించారు. ఇంత పెద్ద మొత్తంలో పండగ వాతావరణంలా పాల్వంచ బాలుర గురుకులం ఆవరణ తయారు కావడానికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కాలకు జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జోన్ లు(కాలేశ్వరం జోన్, బాసర జోన్, రాజన్న సిరిసిల్ల జోన్, భద్రాద్రి జోన్, యాదాద్రి జోన్, చార్మినార్ జోన్, జోగులాంబ జోన్,) నుండి మొత్తం 1358 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదే విధంగా డాక్టర్ మధుబాబు, డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో క్రీడల్లో గాయపడిన క్రీడాకారులకు ప్రథమ చికిత్స చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం తమ సేవలను కొనసాగించింది. మూడు రోజులపాటు అండర్ 14 అండర్ 17 మరియు అండర్ 19 విభాగాల్లో జరగను న్న క్రీడ అంశాలు ఇవే ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ,ఫుట్బాల్, హ్యాండ్ బాల్, టెన్నికాయిట్, చదరంగం, క్యారమ్స్, అథ్లెటిక్స్ అంశాలు ఇవే 100 మీటర్స్, 200 మీటర్స్ ,400 మీటర్స్ ,800 మీటర్స్ ,1500 మీటర్స్, 5కె, లాంగ్ జంప్ ,హై జంప్ ,షాట్ పుట్, డిస్కస్ త్రో, 4 100 మీటర్స్ రిలే. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ జి. వివేక్, ఎంపీడీవో బి నారాయణ, మల్టీ జోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు, భద్రాద్రి జోన్ జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి, 3వ జోన్ జోనల్ ఆఫీసర్ కె. ప్రత్యూష ,స్థానిక పాల్వంచ గురుకుల ప్రిన్సిపల్ పి. వి. ఎన్. పాపారావు, సీనియర్ ప్రిన్సిపల్స్ డా. కన్నెకంటి వెంకటేశ్వర్లు , ఖమ్మం డిసిఓ రాజ్యలక్ష్మి ,సీనియర్ ప్రిన్సిపల్స్ ఎస్వీ రాజు, నాగేశ్వరరావు, ఎం స్వరూప, తుమ్మల విజయదుర్గ, చావ జ్యోతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికలో నవజాత శిశువు ప్రత్యక్షం

**- పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు**

**- రామవరం మాతాశిశు కేంద్రానికి తరలించిన త్రీటౌన్ పోలీసులు**

కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం న్యూ గుల్లగూడెంలోని శ్మశాన వాటికలో నవజాత శిశువు లభ్యమైంది. శ్మశాన వాటిక వద్ద నుండి వినిపిస్తున్న ఏడుపుని గమనించిన స్థానికులు అటుగా వెళ్లి చూసేసరికి నవజాత శిశువు తారసపడింది. వెంటనే స్థానిక సిపిఐ నాయకుడికి కబురు చేరవేశారు. స్పందించిన నాయకుడు 3 టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో క్షణాల్లో స్పందించిన పోలీసులు నవజాత శిశువును బాలుడిగా గుర్తించారు. అనంతరం రామవరం లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించారు. శిశువు ఆరోగ్యం నిలకడగా ఉందని నిర్ధారించుకున్న అనంతరం డిసిపిఓ ఆధ్వర్యంలో భద్రాచలంలోని శిశు గృహానికి తరలించారు. నవమాసాలు మోసి పురిటి నొప్పులను అధిగమించి శిశువుకు జన్మనిచ్చిన తల్లి భారం అనుకుందో, బాధ్యత మరిచిందో కానీ రోజుల వయసున్న పసి గుడ్డు ప్రాణానికి విలువని ఇవ్వకుండా శ్మశాన వాటికలో వదిలి వెళ్లిపోయిన తీరును తలచుకొని స్థానికులు కంటనీరు పెడుతున్నారు. ఎటువంటి దుర్భర పరిస్థితులు ఎదురైనా తల్లి తన పిల్లల పోషణ కోసం నూటికి నూరు పాళ్ళు శ్రమిస్తుంది. కానీ ఈ తల్లి తన శిశువు పోషణ భారం అనుకుందో బాధ్యత మరచి స్మశాన కాపరి శివుడికి దత్తత ఇచ్చి చేతులు దులుపుకుందని మరో కొంతమంది మండిపడుతున్నారు. శ్మశానంలో లభ్యమైన ఈ నవజాత శిశువుని ఎవరు వదిలి వెళ్లిపోయారు, కారకులు ఎవరు అని త్రీ టౌన్ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.

# సేవలోనే సంతోషాలు చేకూరుతాయి

**- పది విద్యార్థులకు స్నాక్స్ అందజేత**

**- చుంచుపల్లి ఎంఈవో బాలాజీ**



రుద్రంపూర్, డిసెంబర్ 19 - ప్రభాతవార్త: సాటి మనిషి సేవ లోనే మన సుఖసంతోషాలు దాగి ఉన్నాయి అని చుంచుపల్లి మండలం విద్యాశాఖ అధికారి బానోత్ బాలోజీ అన్నారు. రుద్రంపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవి తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం పూట అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. జమాతే ఇస్లామి హింద్ శాఖ ఆధ్వర్యంలో వారికి నెల రోజులకు సరిపడా అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జమాతే ఇస్లామి హింద్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అనేక రకాలుగా సేవ చేయడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మానవాళి మార్గదర్శి మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరణఖి ఇఖ్రాఖి చదువుతో ప్రారంభం అయింది అని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా జ్ఞానాన్ని ఆర్జించడం మానకూడదు అని ప్రవక్త ముహమ్మద్ తెలిపారు. అందుకే కులమతాలకు అతీతంగా విద్యాభివృద్ధికి జమాత్ కృషి చేస్తుంది అని అన్నారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి సర్వేశ్వర రావు నేటి అల్పాహారానికి సహాయం అందజేశారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఒక విద్యార్థికి ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో లో జమాత్ సభ్యులు ముమ్మద్ షమీం , రభ్భానీ, మోలార్ ఉపాద్యాయులు గణేష్ , లక్ష్మీ, రాధ, రాజకీయ సుల్తాన వెంకటేశ్వరరావు, ఇంద్రా దేవి, దీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ని కలిసిన జిల్లా వ్యవసాయాధికారుల బృందం



కామేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని జెడీఏ డి. పుల్లయ్య, ఖమ్మం ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికాంరి బి. తారాదేవి, పలువురు వ్యవసాయాధికారులు, సిబ్బంది గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం గోపాల్‌రెడ్డి వ్యవసాయాధికారులతో ధాన్యం కొనుగోలు వివరాలు, వ్యవసాయ రంగ అభివృద్దికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అమలు తీరుతెన్నులను సమీక్షించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ మండల వ్యవసాయాధికారి బి. కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# 1535 యూనియన్ కార్మికుల పక్షాన నిలిచి చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై భారీగా చేరికలు



కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త: 1535 యూనియన్ కార్మికుల పక్షాన నిలిచి చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై భారీగా కార్మికుల తరలివచ్చి యూనియన్‌లో చేరిన్నట్లుకంపెనీ అధ్యక్షులు ముడిక శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ టీజీ ఎన్పీడీసీఎల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్వ సభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సెంట్రల్ కమిటీ కార్యదర్శి డి. రాధాకృష్ణ, కంపెనీ అధ్యక్షులు ముడిక శ్రీనివవాస్, కార్యదర్శి బివిఎస్ మూర్తి పాల్గొన్నారు. సమావేశంలో 1535 యూనియన్ కార్మికుల పక్షాన చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర సంఘాల నుంచి రాందాస్ నాయక్, సురేందర్ ప్రసాద్, వెంకటరమణ, ఆనంద్ జేఏవో, యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. వీరితో పాటు మరికొందరు ఆర్టిజన్, రెగ్యులర్ కార్మికులు సభ్యత్వం తీసుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెన్కో కంపెనీ కార్యదర్శి కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, అబ్దుల్‌తకి, బీటీపీఎస్ కార్యదర్శి రాంచందర్, కౌసర్‌పాషా ఇతర సభ్యులు పాల్గొని విజయవంతం చేశారని కంపెనీ అధ్యక్షులు ముడిక శ్రీనివాస్ తెలిపారు.